

దేశం కోసం చావడానికి సాహసం చేయకపోతే
దేశంలో బతికే హక్కు ఎక్కడిది.. ?
- సుభాష్ చంద్రబోస్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 118 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (6-11-2022) | పేజీలు : 12

# తెగించి పోరాడండి... మీకు మీ పవన్ కళ్యాణ్ ఉన్నాడు

- దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం బరితెగించింది.
- పేదలపై బహిరంగంగా రాజకీయ కక్ష సాధిస్తున్నారు.
- విలువైన ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు.
- గుంతలను పూడ్చలేని ఈ సన్నాసి, పనికిమాలిన, దగుల్బాజీ ప్రభుత్వం బస్సు సౌకర్యం లేని గ్రామానికి వంద అడుగుల రోడ్డును వేస్తుందట
- 'సజ్జల గారూ.. మీ కుటిల చర్యలు ఆపండి
- ఇప్పటం గ్రామం పర్యటన అనంతరం మంగళగిరి పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో పవన్ కళ్యాణ్



ఇప్పటం, (జనస్వరం) : రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చలేని ఈ సన్నాసి, పనికిమాలిన, దగుల్బాజీ ప్రభుత్వం బస్సు సౌకర్యం లేని గ్రామానికి వంద అడుగుల రోడ్డును వేస్తుందట... దానికి అత్యవసరంగా ఇళ్లను పడగొట్టి పేదల బతుకులతో ఆడుతోందని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. శనివారం ఇప్పటం గ్రామ సందర్శన అనంతరం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జనసేన పార్టీకి ఇప్పటం గ్రామం అండగా నిలబడిందనే కక్షతో, ఫాక్షన్ కు అలవాటుపడిన ముఖ్యమంత్రి.. కావాలని కుట్రతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఇంకెన్ని రోజులు ఈ దాష్టికాలు చేస్తారో చేయండి.. ప్రజల్లో తిరుగుబాటు వస్తే మిమ్మల్ని కాపాడడం ఎవరి తరం కాదు. ప్రజలకు మీ మీద కోపం కాదు.. ఆగ్రహం వస్తోంది. మీ చేతలతో వారి ఆగ్రహానికి గురి అయ్యి భస్మం అవుతారు జాగ్రత్త, 15 అడుగుల రోడ్ల విస్తరణకు మీకు మనసు రాలేదుగానీ.. 70 అడుగుల రోడ్డును 100 అడుగులు చేయడానికి మాత్రం మీకు అత్యవసరంగా అభివృద్ధి గుర్తుకు వచ్చిందా..? ఇప్పటం గ్రామం జనసేన పార్టీకి అండగా నిలబడింది. వారికి కష్టమొస్తే మేము మా ప్రాణాలకు తెగించి అయినా వారిని కాపాడుకుంటాం. ప్రతికూల పరిస్థితుల్లో మనకు తోడుగా నిలిచే వారిని ఎట్టి పరిస్థితిలో వదులుకోను. కచ్చితంగా ఇప్పటం గ్రామస్తులకు చివరి వరకు తోడుంటాం. ఎన్ని కేసులు, మరెన్ని నిర్బంధాలు ఎదురైనా ఈ పోరాటం ఆగదు. కచ్చితంగా ఇప్పటం గ్రామస్థుల తరపున న్యాయపోరాటం చేస్తాం.

**సజ్జల గారూ... మీకు మీ భాషలోనే సమాధానం చెబుతాం**


మీరు నన్ను ఏదో చేయడానికి రెక్కీలు, సుపారీలు, సున్నాలు, కన్నాలు ఏవేవో ప్లాన్ చేస్తున్నారు. మీరు ఎన్ని బెదిరింపులకు దిగినా ప్రజల తరపున మా పోరాటం ఆగదు. ఎట్టి పరిస్థితుల్లోనూ కష్టంలో ఉన్న పేదవాడికి జనసేన పార్టీ తోడుగా నిలుస్తుంది. ఇక నుంచి జన సైనికులకు చెబుతున్నా. వైసీపీ నాయకులు ప్రజాస్వామ్య భాషలో మాట్లాడితే అలాగే మాట్లాడండి... కాదు కూడదు అంటే వారి భాషలోనే మాట్లాడండి. కేసులు, బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తామంటే వాటిని ఎదుర్కోవడానికి మీతో పాటు నేను సిద్ధంగానే ఉన్నాను. ఎంతకాలం వీరి అరాచకాలకు భయపడితే అంతకాలం వీరి రాక్షసత్వానికి అంతుండదు. కేవలం జనసేన పార్టీ ఆవిర్భావ సభ పెడితే స్థలం ఇచ్చిన వారిపై దౌర్జన్యానికి దిగుతున్న మీరు.. రేపు మరి ఏమైనా? మీకు సమస్య వచ్చే పరిస్థితి ఉంటే మనుషుల్ని ఉండనిస్తారా? ప్రజలంతా మీ పరిపాలన అసలు నైజాన్ని, మీ గూండాయిజాన్ని భరిస్తున్నారు. ప్రతి లెక్కకు మీరు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కచ్చితంగా జనసైనికులు సమష్టిగా ఉండి... రాజ్యం పెట్టి బెదిరింపులకు ఏ మాత్రం లొంగకుండా ఇదే పద్ధతిలో తెగింపుతో ముందుకు వెళ్లాం. మీకు మీ పవన్ కళ్యాణ్ ఉన్నాడు" అన్నారు.

# పాలకులకు మానవత్వం ఉండాలి

- మనసులేని ముఖ్యమంత్రిని సాగనంపాలి.
- గతంలో ప్రజలు బాధలు వినేందుకు ముఖ్యమంత్రులు ప్రత్యేక సమయం ఇచ్చేవారు
- ఈ ముఖ్యమంత్రి ఇంటి నుంచి బయటకు రావడమే గగనం
- ప్రజా సమస్యలు వినే జనవాణి అడ్డుకుంటున్నారు.
- ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత అంతా తీసుకుందాం
- కాకినాడలో మీడియా సమావేశంలో జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**కాకినాడ, (జనస్వరం) :** 'ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు కనీసం స్పందించని పదవి ఉంటే ఎంత లేకుంటే ఎంత..? తన కూతురికి ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన దశలో ముఖ్యమంత్రి సహాయం చేస్తారని, ఎంతో ఆశతో వచ్చిన మహిళ తన పట్ల సీఎంతోపాటు అధికారులు చూపిన నిర్దయను తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం చేసే పరిస్థితికి వచ్చిందంటే మీ మానవత్వం ఎంతో అర్ధమవుతుంది. మీ పాలన నైజం బయట ఉంది. మనసు లేని ముఖ్యమంత్రి ఉన్నా లేకున్నా ఒక్కటే, ఒక ఆడబిడ్డకు న్యాయం చేయలేని సీఎం పదవి వుండీ వృథా' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా కాకినాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ "గత ప్రభుత్వాల హయాంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం రాష్ట్రంలోని ప్రజలంతా కార్యాలయానికి వచ్చే వెసులుబాటు ఉండేది. కచ్చితంగా ముఖ్యమంత్రి ఉదయం వేళల్లో సందర్శకులు కలిసి వారి

వివరాలు 4 లో ...




జనసేన ఆవిర్భావ సభకు స్థలాలనిచ్చిన పేదల ఇళ్లను రోడ్డు వెడల్పు నెపంతో కూల్చేసిన జగన్ సర్కారు!!

**ఎడిటోరియల్**

# జలకళకు కరెంటు షాక్!

- బోరు, పంపుసెట్టు, కరెంటు కనెక్షన్ ....అన్నీ ఉచితమంటూ అప్పట్లో హామీలు
- విద్యుత్తు కనెక్షన్ భారం కర్షకులదే అంటూ ఇప్పుడు జీవోలు
- రూ.10 లక్షలు భరించాలంటూ హుకుం
- బెంబేలెత్తుతున్న రైతులు

నీరు లేనిదే పంట లేదు. అందుకే రైతులు లక్షలు ఖర్చు చేసి బోర్లు తవ్వించి పంటలు సాగు చేస్తూ ఉంటారు. చాలా ప్రాంతాల్లో బోరు తవ్వగానే నీరు పడదు. ఒక్కో రైతు నీటి జాడల కోసం తన పొలంలో నాలుగైదు చోట్ల బోర్లు వేయించాల్సి వస్తోంది కూడా. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. ముఖ్యంగా మెట్ట ప్రాంతాల్లో రైతులు సాగునీటి కోసం బోర్లు వేసి అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల నుంచి రైతులను గట్టెక్కించేందుకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మ్యానిఫెస్టోలో వైఎస్ఆర్ జలకళ పథకం చేర్చారు. అంటే ప్రభుత్వమే అవసరమైన రైతులకు బోరు తవ్వించడంతోపాటు, మోటారు, విద్యుత్ కనెక్షన్ కూడా ఉచితంగా ఇచ్చేలా వైఎస్ఆర్ జలకళ పథకం ప్రకటించారు. ఈ పథకానికి చాలా మంది రైతులు ఆకర్షితులయ్యారు. తీరా అధికారంలోకి వచ్చాక బోరు వేసి, మోటారు మాత్రమే ఇస్తామని, విద్యుత్ కనెక్షన్ ఖర్చులు రైతులే భరించాలని ప్రభుత్వం జీవో తీసుకు వచ్చింది. దీంతో రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది.

**జలకళ తప్పింది**

2019 ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన కొద్ది కాలానికే వైఎస్ఆర్ జలకళ పథకం ప్రారంభించారు. ఎన్నికల హామీని నెరవేరుస్తున్నట్టు ప్రకటించారు. పట్టణ నియోజకవర్గాలు మినహా ప్రతి నియోజకవర్గానికి ఒక బోరింగ్ మిషన్ చొప్పున 163 బోరు మిషన్లు 2020 అక్టోబరు 28న సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. గ్రామాల్లో అవసరమైన రైతులను గుర్తించి వ్యవసాయశాఖ అధికారులు బోర్లు వేయడం ప్రారంభించారు. అన్ని జిల్లాల్లో ఇప్పటి వరకు 16,423 బోర్లు వేశారు. బోర్లు అయితే వేశారు గానీ నేటికీ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే ఒక్కో బోరుకు కనీసం రూ.10 లక్షలు ఖర్చవుతుందని విద్యుత్ శాఖ అధికారులు.... వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధిపతులకు తెలిపారు. దీనిపై సీఎం స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఆ తరవాత విద్యుత్ కనెక్షన్ ఖర్చులు రైతులే భరించాలంటూ జీవో విడుదల చేశారు. ఇలా వైఎస్ఆర్ జలకళ పథకానికి తూట్లు పొడిచారు.

**ఎంత భారం....**

వైఎస్ఆర్ జలకళ పథకంలో బోర్లకు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చే విషయంలో జగన్ సర్కార్ చేతులెత్తేసింది. ఎన్నికలకు ముందు బోర్లు తవ్వి, పంపుసెట్లతో పాటు, విద్యుత్ కనెక్షన్లు కూడా ఉచితంగా ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చాక అసలు విషయం బోధపడింది. ఇప్పటికే ఈ పథకానికి 2,21,247 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. గడచిన రెండేళ్ల 16,423 బోర్లు తవ్వారు. ఇంకా 2 లక్షలకుపైగా అర్హులకు బోర్లు తవ్వాల్సి ఉంది. అయితే ఇప్పటికే బోర్లు తవ్విన వారికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చే విషయంలో పలు శాఖల అధికారులు చర్చలు జరిపారు. ఒక్కో బోరుకు పది లక్షల నుంచి గరిష్ఠంగా రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని తేల్చారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 500 బోర్లు తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో ఇప్పటికే తవ్విన 16,423 తోపాటు ఇంకా 71,077 బోర్లు తవ్వాల్సి ఉంది. ఇలా మొత్తం 87500 బోర్లు ముందుగా తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తం బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే కనీసం రూ.8,750 కోట్లు అవసరం ఉంది. ఈ మొత్తం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు. అందుకే విద్యుత్ కనెక్షన్ ఖర్చులు రైతులే భరించాలంటూ జీవో తెచ్చారు. దీంతో వైఎస్ఆర్ జలకళ పథకంపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి.

**హామీ ఇచ్చేప్పుడు తెలియదా....**

ప్రభుత్వం ఉచితంగా తవ్వించిన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి కరెంటు స్తంభాలు, వైర్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలు కావాల్సి ఉంటుంది. కొందరు రైతుల పొలాలు విద్యుత్ సదుపాయాలకు చాలా దూరంగా ఉండటంతో ఎక్కువ మొత్తంలో విద్యుత్ స్తంభాలు అవసరం అవుతున్నాయని అధికారులు గుర్తించారు. ఇలా ఒక్కో బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే కనీసం పది లక్షలు ఖర్చవుతుందని తేల్చారు. ఇంత మొత్తం ఖర్చు చేసేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదు. దీంతో రెండేళ్ల నుంచి తవ్విన బోర్లకు ఇంత వరకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదు. రైతుల నుంచి ఒత్తిడి రావడంతో విద్యుత్ కనెక్షన్ ఖర్చులు రైతులే భరించాలని జీవో విడుదల చేశారు.

**అంతా ఆర్భాటమే**

వైఎస్ఆర్ జలకళ పథకం ప్రారంభం నుంచి అనేక అవాంతరాలు ఎదుర్కొంటోంది. 2020 అక్టోబరు 28న పథకం ప్రారంభించే సందర్భంగా సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాటలకు రెండేళ్ల తరవాత ఆచరణకు పొంతన కుదరడం లేదు. పథకం ప్రారంబించిన సీఎం ఏటా 50 వేల చొప్పున, నాలుగేళ్లలో కనీసం 2 లక్షల బోర్లు తవ్వించి, మోటార్ల తోపాటు, విద్యుత్ కనెక్షన్లు కూడా ఉచితంగా ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. ఇందుకు 2020-21 ఆర్థిక సంవత్సరంలోనే రూ.1600 కోట్లు ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. అయితే కేవలం 163 బోరు మిషన్లు ప్రారంభించి చేతులు దులిపేసుకున్నారు. ఒక్కో విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి కనిష్ఠంగా పది లక్షల చొప్పున ఖర్చు అవుతుందని తెలియడంతో సీఎం జగన్ రెడ్డి చేతులెత్తేశారు. ప్రకటించిన లక్ష్యం మేర బోర్లు తవ్వకపోగా, కనీసం తవ్వించిన బోర్లకు కూడా విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. తాజాగా విద్యుత్ కనెక్షన్ ఖర్చులు రైతులే భరించాలంటూ ప్రకటించడంపై రైతు సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 18 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా, విద్యుత్ కనెక్షన్ కోసం రైతుల వద్ద నుంచి ఏ ప్రభుత్వం కూడా డబ్బు వసూలు చేయలేదని వారు గుర్తు చేశారు. ముందుగా హామీ ఇచ్చిన విధంగా బోరు, పంపు, విద్యుత్ కనెక్షన్ ఉచితంగా ఇవ్వాలని రైతులు, రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**సన్న చిన్నకారు రైతులే అధికం**

జలకళ పథకంలో ఎక్కువ మంది కేవలం 5 ఎకరాలలోపు భూములున్నవారే. ప్రభుత్వం ఉచితంగా బోరు వేసి, మోటారు, విద్యుత్ కనెక్షన్ ఇస్తుందని ఎంతో మంది రైతులు ఆశపడ్డారు. సీఎం జగన్ రెడ్డి ఇచ్చిన హామీ అమల్లోకి వస్తే తమ భూమికి సాగునీటి సదుపాయం వస్తుందని ఆశపడ్డారు. అయితే 16 వేలకుపైగా బోర్లు తవ్వినా, విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన పాపాన పోలేదు. రైతులే విద్యుత్ కనెక్షన్ ఖర్చులు భరించాలని చావుకబురు చల్లగా చెప్పడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఒక్కో విద్యుత్ కనెక్షన్ కోసం పది లక్షలు ఖర్చు చేసే సామర్థ్యం రైతులకు ఉంటుందా? ప్రభుత్వం చేయలేని పని, సన్న, చిన్నకారు రైతులు చేయగలరా? కేవలం ఎన్నికల్లో ఓట్లు కొల్లగొట్టేందుకే వైఎస్ఆర్ జలకళ పథకం ప్రారంభించినట్టు తేటతెల్లం అయింది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇచ్చే విషయంలో ఉదారంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.



# రాష్ట్రంలో రౌడీలు.. గూండాలకు కొమ్ము కాస్తోంది ముఖ్యమంత్రే..




**ఒంగోలు, (జనస్వరం) :** రాష్ట్రంలో గూండాలను, రౌడీలను కాపాడుతూ వారికి కొమ్ము కాస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డేనని జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ఇంఛార్జి షేక్ రియాజ్ ఆరోపించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక పాత్ర ఉందని రిలయన్స్ సంస్థలపై దాడి చేయించిన జగన్ అధికారంలోకి వచ్చాక అంబానీల దగ్గర ప్యాకేజి తీసుకొని పరిమళ్ నత్వానీకి రాజ్యసభ సీటు కట్టబెట్టారన్నారు. ఎంపీ సీటు కోసం సొంత బాబాయినే పొట్టన పెట్టుకున్న చరిత్ర వైసీపీ అధినాయకుడుదని, ఈ విషయం వై.ఎస్.షర్మిల స్వయంగా చెబుతుందని అన్నారు. మహిళా మంత్రులపై దాడి చేయడం తప్పు అని చెప్పకుండా జనసేన నాయకులకు పవన్ కళ్యాణ్ సన్మానాలు చేయడం ఏంటని మాజీ మంత్రి, తాడేపల్లి ప్యాలెస్ పెంపుడు కుక్క పేర్ని నాని మాట్లాడం విడ్డూరంగా ఉందని అన్నారు. అవినీతి కేసుల్లో 18 నెలలు జైల్లో ఉన్న వ్యక్తి కింద పని చేస్తున్న మీకే సిగ్గు లేనప్పుడు, మీరు పెట్టిన అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ బెయిల్ పై బయటకు వచ్చిన వారికి సన్మానం చేయడం తప్పా అని ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్ జనసేన కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ "జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సన్మానం చేసింది. మర్డర్లు చేసిన గూండాలు, దౌర్జన్యాలు చేసిన రౌడీలకు కాదు. పోరాట పటిమ ఉన్న నేతలకు. చేయని తప్పుకు వైసీపీ నాయకులు పెట్టిన అక్రమ కేసుల్లో ఇరుకున్న నిజాయితీ గల జనసేన నాయకులు వారు. విశాఖ ఘటనలో అరెస్టు అయిన జనసేన నాయకులు విమానాశ్రయంలో దాడులు చేసినట్లు ఒక్క ప్రూఫ్ అయినా వైసీపీ నాయకులు చూపించగలరా?

**టీడీపీతో కలిసుంటే అధికారంలోకి వచ్చేవారా?**

హుందాతనాన్ని వదిలేసి చంద్రబాబు కోసం పవన్ కళ్యాణ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తాడేపల్లి ప్యాలెస్ కుక్క పేర్ని నాని మాట్లాడుతున్నాడు. ఆ కుక్కకు మేము ఒకటే చెబుతున్నాం. అసలు దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ పార్టీయే. చంద్రబాబుకు, జనసేన పార్టీకి సంబంధం ఏంటి? లేచింది మొదలు పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేల్తారు. ఈ మూడున్నరేళ్లలో మీరు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించినందుకు ఆయనపై దుష్ప్రచారం చేస్తున్నారు. టీడీపీ హయాంలో జరిగిన అన్యాయాలు, అవినీతిని మంగళగిరి వేదికగా ఎండగట్టింది మా నాయకుడే. మేమే గనుక నిజంగా టీడీపీతోనే కలిసి ఉంటే 2019లో మీరు అధికారంలోకి వచ్చేవారా? 151 ఎమ్మెల్యే సీట్లు గెలిచేవారా? రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా జనసేన ఎదగడం ఖాయం. అధికార పార్టీ అవినీతిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం ఖాయం.

**మీ గూండాలు ఉన్నారు కనుకే కేసులు వెనక్కి తీసుకున్నారు**

తుని రైలు ఘటనలో పెట్టిన కేసులు వైసీపీ వెనక్కి తీసుకుందని గొప్పగా చెప్పుకుంటున్నారు. నిజానికి ఈ కేసులను ఎందుకు వెనక్కి తీసుకున్నారో ప్రజలకు తెలియదా? ఆనాడు తునిలో రాయలసీమ ఫ్యాక్షన్ గూండాలను దింపి రైలు తగలబెట్టారు. వారిని తప్పించడానికి అధికారంలోకి రాగానే కేసులు వెనక్కి తీసుకున్నారు. వాస్తవంలో ఇప్పటికీ కాపులు రైల్వే కేసులతో విజయవాడ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉన్నారు. తునిలో పోలీస్ స్టేషన్ కేసులలో ఉన్న వైసీపీ తిరుపతి గూండాలను మాత్రం తప్పించారు.

**అతని చరిత్ర అదే**

మొదట నుంచి వైసీపీ అధినాయకుడు చరిత్ర ఇదే కదా. హైదరాబాద్ లో మతకల్లోలం సృష్టించడం వెనుక ఆయన తండ్రి వై.ఎస్.ఆర్. లేడా? నిన్నటికి నిన్న అమలాపురంలో అలజడి సృష్టించడం వెనుక వైసీపీ నాయకులు లేరా? ఎస్సీ మంత్రి పినిపె విశ్వరూప్ ఇంటిని తగలబెట్టింది, బీసీ ఎమ్మెల్యే సతీష్ ఇంటిపై దాడి చేసింది వైసీపీ నాయకులేనని ఆడియో టేపులతో సహ బయటకు వచ్చాయి. ఈ ఘటనలో మంత్రి విశ్వరూప్ అనుచరులను నిందితులుగా పేర్కొంటూ పోలీసులు కేసులు నమోదు చేయలేదా? ఎటువంటి పదవి లేకపోయినా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తి పవన్ కళ్యాణ్. నిజంగా ఆయన నాయకత్వంలో పనిచేయడం మేము గర్వంగా భావిస్తున్నాం. మీరు 18 నెలల జైల్లో ఉన్న వ్యక్తి కింద పనిచేస్తున్నాం అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి. మీలాంటి వ్యక్తులా పవన్ కళ్యాణ్ గారించి మాట్లాడేది. మీరు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడం మానేసి బందరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టండి. చిన్నపాటి వర్షానికే బందరు మునిగిపోతుందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

**6093 నెంబర్ రాష్ట్రాన్ని ముంచేసింది**

చంచల్ గూడ జైల్లో ఉన్నప్పుడు వైసీపీ అధినేతకు ఖైదీ నెంబర్ 6093 ను కేటాయించారు. ఈ నెంబర్ ను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఆయన రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారు. 6 అంకెకు అనుగుణంగా ఒక ముఖ్యమంత్రి అయిదుగురు ఉపముఖ్యమంత్రులు, 0 అంకెకు అనుగుణంగా రాష్ట్రాభివృద్ధిని శూన్యం చేశారు. 9కి అనుగుణంగా నవరత్నాలు పేరిట ప్రజలను నయవంచనకు గురిచేశారు. 3 అంకెకు అనుగుణంగా మూడు రాజధానులను తీసుకొచ్చి ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టారు. కర్నూలుకు హైకోర్టు ఇచ్చేస్తే రాయలసీమ ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుందా? ఈ మూడున్నరేళ్లలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఏంటో శ్వేతపత్రం విడుదల చేయగల దమ్ముందా? కాపు పుట్టుక పుట్టిన పేర్ని నాని కనీసం ఈ మూడున్నరేళ్లలో కాపుల సంక్షేమానికి వైసీపీ ఏం చేసిందో చెప్పగలరా?

**అంబటి యవ్వారాలు అందరికీ తెలుసు**

మరో మంత్రి అంబటి ఈ మధ్య ట్విట్టర్ వేదికగా రెచ్చగొడుతున్నారు. పవన్ కళ్యాణ్ చెప్పు చూపించారని అంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డే చెప్పాడు.. అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే చెప్పులు, చీపుర్లతో బుద్ధి చెప్పాలని. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అదే చేస్తున్నారు. చెప్పు చూపిస్తే మీకు అంత భయమెందుకు? పవన్ కళ్యాణ్ ఏదైనా మాట్లాడితే మూడు పెళ్లిళ్లు అని మాట్లాడుతున్నారు. ఆయన న్యాయబద్దంగా మూడు పెళ్లిళ్లు చేసుకున్నారు. అంబటి రాంబాబు బాగోతం ఎవరికి తెలియదు అనుకుంటున్నారు. హైదరాబాద్ ఆనందనగర్ కాలనీలో ఆయన ఎంతమందితో రాసలీలలు చేశారో ఆ చిట్టా మా దగ్గర ఉంది. అన్ని త్వరలోనే బయటకు వస్తాయి" అన్నారు.

## తనయాలి గ్రామ పంచాయితీలో మన ఇల్లు - మన జనసేన

**సూళ్లూరుపేట (జనస్వరం) :** నియోజకవర్గం దొరవారి సత్రం మండలం తనయాలి గ్రామ పంచాయితీలో సుమారు 210 పైగా కుటుంబాలను జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ ఆధ్వర్యంలో మన ఇల్లు - మన జనసేన కార్యక్రమం జరిగింది. ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, స్థానిక సమస్యలన్ని ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. పాలనలో మార్పు తీసుకు రావాలి, జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. అలానే స్థానిక సీసీ రోడ్లు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా చర్చిస్తాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడ మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పులి దిలీప్, స్థానిక పంచాయితీ జనసైనికులు పాండు, శేషగిరి, శివ, మోహన్, బాలాజీ, గురవయ్య, వెంకటేష్, మని, కార్తిక్, జనుభాయ్ తదితరులు పాల్గొన్నారు.



### మార్కాపురం పట్టణం నందు
## ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి



**మార్కాపురం, (జనస్వరం) :** ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ అదేశాల మేరకు మార్కాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు, అలాగే భారీ వాహనాలు సమయ పాలన లేకుండా పట్టణంలోకి రావడం వల్ల ట్రాఫిక్ సమస్యగా మారింది. మైనర్లు ఆటోలు, ద్విచక్ర వాహనాలు అతివేగంగా నడుపుతూ ప్రజలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అలాగే మూగ జీవులైన ఆవులను గాయపరుస్తున్నారు. దీని గురించి ఆర్డీవో కార్యాలయంలో సబ్ కలెక్టర్ సెధు మాధవన్‌కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ నూనె సురేష్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, చలపతి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

### ప్రజాస్వామ్యమా?? నిరంకుశత్వమా ??

ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారుతోంది, ప్రజాభీష్టం మంట కలిసి నిరంకుశత్వం రాజ్యమేలుతోంది. ప్రజలు ఎన్నుకునే ప్రజల స్వామ్యంలో అధిక మెజారిటీ సాధించి ఉపయోగం లేకుండా పోయింది. రాజకీయాలు పరిధులు దాటి విపక్షం అంటే విద్వేషం, వినకుంటే విధ్వంసంలా మారిపోయింది. రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కుల ద్వారా ప్రజలందరూ స్వతంత్రులు. కానీ నేడు ఆంధ్రప్రదేశ్ లో వాక్ స్వాతంత్ర్యం లేదు, నచ్చిన రాజకీయ పార్టీ కి మద్దతు బహిరంగంగా తెలిపే అవకాశం లేదు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదు, అధికారంలో ఉన్న తమ పార్టీకి అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే మిత్రులుగా, తమకు మద్దతు తెలుపని వారిని శత్రువులుగా చూస్తూ ఎన్నో ఏళ్ళు ఎన్నో సంవత్సరాలు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యం కూడా మళ్ళీ బానిస సంకెళ్లు వేసుకుంది. కన్నూ, మిన్నూ కానక ఎన్నో దుశ్చర్యలను ,దుర్మార్గాలను, అరాచకాలను సృష్టిస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తూ అణిచి వేయాలనే ప్రయత్నం తప్ప సానుకూల దృక్పథం లేదు. ప్రజాస్వామ్య స్ఫూర్తి లేదు. ప్రజల పట్ల బాధ్యత లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ పాలన రాజ్యాంగ బద్ధమైన హక్కులను హరించి వేస్తూ తమకు అధికారం కట్టబెట్టిన కొద్ది మంది ప్రజల కోసమే పరిపాలన అన్నట్లు ప్రవర్తిస్తున్నారు. అసలు పాలకులకు తమ, పర భేదాలు ఎందుకు? రాష్ట్ర సమస్త ప్రజానీకానికి పాలన చేస్తాం అంటూ చేసిన ప్రమాణాలను చేసిన దగ్గరే విడిచిపెట్టి రాక్షస పాలనకు శ్రీకారం చుట్టి తమ దైన వికృత రూపాలను, తమ లోని ఇంకో కోణాన్ని జనానికి చూపిస్తున్నారు. మొన్న ఇప్పటం గ్రామంలో జరిగిన రోడ్డు విస్తరణ అంటూ ప్రభుత్వం తమ అధికార జులుం చూపించి ఇళ్లు కూల్చివేయటం కక్ష్య పూరిత చర్య అనేది బహిరంగ రహస్యం. మంగళగిరి నియోజకవర్గంలోని ఇప్పటం గ్రామ ప్రజలు చేసిన తప్పు ఏంటంటే జనసేన పార్టీ కి మద్దతుదారులుగా నిలిచి ఈ ఏడాది మార్చి 14వ తేదీన జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చి సహకరించటం. అది అధికార పార్టీ కి నచ్చలేదు. అమరావతి ప్రాంతంలో ఆవిర్భావ సభ కోసం ఎక్కడా స్థలం ఇవ్వనీయకుండా అధికారాన్ని ప్రయోగించి హెచ్చరికలు చేసినా ఇప్పటం గ్రామ ప్రజలు సభ కోసం స్థలాన్ని ఇవ్వటం అధికార పార్టీ కి నచ్చలేదు. మార్చి14 సభ ఆనంతరమే ఏప్రిల్లో రోడ్డు విస్తరణ అంటూ నోటీసులు ఇచ్చారు. జాతీయ ప్రధాన రహదారికి దగ్గరగా ఉండే చిన్న గ్రామానికి 70 అడుగుల రోడ్డు సరిపోదని గ్రహించిన ప్రభుత్వ పెద్దలు జాతీయ రహదారి కంటే పెద్దదైన 120 అడుగుల రోడ్డు వేయటానికి సంసిద్ధులయ్యారు. కనీసం బస్ సౌకర్యం లేని కుగ్రామానికి హైటెక్ సొబగుల తో రోడ్డు అత్యవసరంగా వేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం నిర్ణయాలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ప్రతీకారానికి అధికారాన్ని వాడుకునే స్థితికి దిగజారి పోయింది. ఇప్పటం గ్రామానికి వెళ్లాలంటే జాతీయ రహదారి నుండి 15 అడుగుల సర్వీసు రోడ్డు, ఊర్లో ఏమో 120 అడుగుల రోడ్డు ప్రభుత్వ పారదర్శకత స్పష్టంగా కనిపిస్తుంది. తమ మాట నిర్లక్ష్యం చేసి వేరే పార్టీ సభకు స్థలం ఇవ్వటం అసలు జీర్ణించుకోలేని ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా నిలిచిన వారి ఇళ్లను కూల్చివేస్తే తమకు కాకుండా ఎవరికి మద్దతుగా నిలిచినా ఇటువంటి సంఘటనలు జరుగుతాయి అని భయం కలిగించడం ముఖ్య ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. నోటీసులు అందుకున్న ఇప్పటం గ్రామ ప్రజలు హైకోర్టు ను ఆశ్రయించారు, ఇంకా తీర్పు రావాల్సిఉంది ఈ లోగా కూల్చివేత కార్యక్రమం పూర్తి చేసిన ఘనత ప్రభుత్వానిది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రహదారులు పరిస్థితి ఘోరంగా, దారుణంగా ఉన్నా వాటిని విడిచి, కనీసం గుంతలు కూడా పూడ్చలేని ఈ ప్రభుత్వం, ఒక్క ఇటుక పేర్చి కట్టడం అయినా కట్టని ఈ ప్రభుత్వం అధికారం ఉందనే అహంకారం తో రోడ్డు విస్తరణ పేరుతో ప్రతీకారం తీర్చుకుంది. కూల్చివేతలతోనే పాలన మొదలు పెట్టిన ఈ ప్రభుత్వం, జనం తలుచుకుంటే కూల్చివేత కాదు కుర్చీలో కూర్చొనే అవకాశం కూడా ఇవ్వరని మర్చిపోయింది. జనాగ్రహం ఎవరికీ, ఏ రాజకీయ పార్టీ కి మంచిది కాదు. ఆగ్రహం ఉగ్రరూపం దాల్చి ఉనికికి ప్రమాదం అయ్యే అవకాశం ఎక్కువ. జనం మేలుకుని జాగృతం అయితే రాక్షస పాలన అంతం జరిగి తీరుతుంది.

**పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్**
**ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే**

\- నారీస్వరం

WWW.JANASWARAM.COM



# పోలీసు ఆంక్షలు ఛేదించుకుంటూ.. ఇప్పటంలో జనసేనాని పర్యటన

- కార్యాలయం వెలుపలే అడ్డుకున్న పోలీసులు
- కొట్టుకో.. తిట్టుకోండి.. అడ్డుకోండి.. కావాలంటే అరెస్టులు చేసుకోండి
- ఇప్పటం వెళ్లి తీరాల్సిందేనన్న పవన్ కళ్యాణ్
- పోలీసులపైకి ఎగబడవద్దని శ్రేణులకు సూచించిన జనసేనాని
- మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లిన పవన్ కళ్యాణ్
- ఇప్పటం వరకు వాహనంపై ప్రయాణం
- పూల వర్షంతో ఇప్పటం ప్రజల ఆహ్వానం
- కూల్చి వేసిన ప్రతి ఇంటికి వెళ్లి పలకరింపు
- అండగా ఉంటానంటూ భరోసా



**ఇప్పటం, (జనస్వరం) :** 'కొట్టుకుంటే కొట్టుకోండి.. తిట్టుకుంటే తిట్టండి.. అడ్డుకుంటే అడ్డుకోండి.. కావాలంటే అరెస్టులు చేసుకున్నా సిద్ధం. ఎన్ కౌంటర్ చేస్తానన్నా భయపడేవాణ్ణి కాదు.. అరెస్టులకు భయపడతానా.. జనసైనికులకు ఒక్కటే విన్న విస్తున్నా.. పోలీసు అధికారులు మీదకు ఎవరూ ఎగబడ వద్దు.. వారితో కలబడ వద్దు. అరెస్టులు చేసుకున్నా.. అడ్డుకున్నా.. కేసులు పెట్టుకున్నా మనం మాత్రం ముందుకే వెళ్దాం రండి.... ఇప్పటం గ్రామ సందర్శనకు బయలుదేరిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని పార్టీ కార్యాలయం వెలుపల పోలీసులు అడ్డుకున్నప్పుడు తన వాహనం నుంచి దిగి నడుచుకుంటూ వెళ్తూ మాట్లాడిన మాటలివి. పోలీసులు వాహనాన్ని అడ్డుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పవన్ కళ్యాణ్.. ప్రజల్ని కలవడానికి వెళ్లేందుకు ఆంక్షలు పెడతారా? హత్యలు చేసిన వారిని పోలీసులు కాపాడుతున్నారు. ప్రజల కోసం నిలబడుతున్న వారిని అడ్డుకుంటున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఇప్పటం వెళ్లి తీరుతానన్న ఆయన.. నడుచుకుంటూ ముందుకు కదిలారు. పార్టీ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నడుచుకుంటూ వెళ్లారు. ఇప్పటం చేరుకున్న పవన్ కళ్యాణ్‌కి అక్కడ ఆడపడుచులు పూల వర్షంతో స్వాగతం పలికారు. తమకు అండగా నిలిచేందుకు పవన్ కళ్యాణ్ రావడంతో ప్రభుత్వం తమ ఇళ్లు కూల్చిందన్న విషయాన్ని మరచి.. తమ కోసం వచ్చిన ఆయనకు హారతులు పట్టారు. ఇప్పటం గ్రామంలో ప్రవేశించిన వెంటనే శుక్రవారం వైసీపీ ప్రభుత్వం కూల్చిన మొదటి ఇంటి వద్ద కిందికి దిగి ధ్వంసమైన ఇంటిని పరిశీలించారు. రోడ్డు ఎంత ఉంది? ఎంత మేర ఇల్లు కూల్చారు అనే అంశాలను ఆరా తీశారు. జాతి నాయకుల విగ్రహాలను సైతం తీసివేసిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేయడం గురించి తెలుసుకొని 'ప్రాణం ఉన్న మనుషులు నివసిస్తున్న ఇళ్లకు లేని విలువ.. ప్రాణం లేని విగ్రహానికి వైసీపీ ప్రభుత్వం ఇస్తుంద'ని వ్యాఖ్యానించారు. ఇప్పటం గ్రామంలో 53 ఇళ్లు కూల్చివేతకు గురికాగా ఆ శిధిల ప్రదేశంలో నుంచే బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించారు. మీకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఓ ఇంట్లో 8 నెలల గర్భిణి ఉంది.. కూల్చవద్దని ఆ కుటుంబ సభ్యులు వేడుకున్నా అధికారులు కనికరం చూపలేదని బాధితులు చెప్పగా విని ఆవేదన చెందారు. నాకు అండగా నిలిచినందుకు మీ మీద ప్రభుత్వ కక్ష సాధిస్తుందన్న విషయం తెలిసిన వెంటనే మనసు ఆగక వెంటనే వచ్చేసినట్టు బాధితులకు చెప్పారు. పోలీసులు అడ్డుకోవాలని చూసినా మీకు అండగా ఉండాలన్న లక్ష్యంతో వచ్చినట్టు చెప్పి ధైర్యం నింపారు. పవన్ కళ్యాణ్ రాక నేపథ్యంలో ఇప్పటం గ్రామస్థులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించి జనసేన పార్టీ తరఫున అండగా నిలవడానికి పార్టీ రాష్ట్ర నాయకత్వం, అన్ని జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఇప్పటం ప్రజలకు సంఘీభావం తెలిపారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన జనసైనికులతో ఇప్పటం జనసంద్రంగా మారింది.

**పూల రైతులు, కూలీలతో మాటామంతి**

ఇప్పటం గ్రామ సందర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో పెద వడ్లమూడి ఇప్పటం మధ్య మల్లె తోటల్లో రైతులు, కూలీలను పలుకరించారు. తోటలోకి వెళ్లి వారి సాదక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. మల్లెతోటల సాగు, పని చేస్తున్న కూలీలతో కాసేపు మాట కలిపారు. వారి ఇబ్బందులు పవన్ కళ్యాణ్‌కి చెప్పుకు న్నారు. జనసేన పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్, పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, చిలకం మధుసూదన్ రెడ్డి, పెదపూడి విజయ్ కుమార్, చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, జిల్లాల అధ్యకులు షేక్ రియాజ్, టి.సి, వరుణ్, గాది వెంకటేశ్వరరావు, పోతిన వెంకట మహేష్, చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి, పార్టీ కార్యక్రమాల విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, పార్టీ నాయకులు అక్కల రామ్మోహన్ రావు, సయ్యద్ జిలానీ, నయూబ్ కమాల్, అమ్మిశెట్టి వాసు, రవికాంత్, బేతపూడి విజయ్ శేఖర్, మండలి రాజేష్, రావి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకులకు మానవత్వం ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

సమస్యలు విని అవసరమైన వారికి సహాయం చేసేలా ఏర్పాట్లు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా లేదు. తన కన్న కూతుర్ని రక్షించుకోవడానికి కాకినాడకు చెందిన ఓ ఆడపడుచు ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ, అలాగే సచివాలయం చుట్టూ తిరిగి విసిగి వేసారి చివరకు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందంటే మీ పాలన డొల్లతనం ఏంటో అర్థం అవుతుంది. ముఖ్యమంత్రి ఎంత అసమర్థుడో తెలుస్తుంది. మానవత్వం లేని ప్రభుత్వం ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే, మనిషికి మనిషి సహాయపడలేని వ్యక్తులు పదవుల్లో ఉండటం ప్రజల దౌర్భాగ్యం. ఈ ముఖ్యమంత్రికి పదవి నుంచి దిగిపోయే సమయం ఆసన్నమైంది. మీ కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని పట్టించుకోరు గాని... కొత్త కొత్త కార్యక్రమాలు అంటూ ప్రకటనల ఖర్చులు వృధా చేస్తున్నారు. బిడ్డను రక్షించుకోవాలని తపన పడిన ఆడపడుచు ఆవేదన చూస్తే కనీసం ముఖ్యమంత్రి మనసు కరగకపోవడం ఆయన స్వరూపాన్ని బయటపెడుతుంది. భారీ బడ్జెట్లు, సంక్షేమం అని మీరు లెక్కలు చెబుతున్నా. ఒక సగటు తల్లికి సహాయపడలేని మన వ్యవస్థ పూర్తిగా ఓడిపోయినట్లే.

**మీరు ఎవరు... మమ్మల్ని అడ్డుకుంటారు..**

ప్రజలు బాధలు, వేదనలు వినే ఓపిక తీరిక ఈ ముఖ్యమంత్రికి ఎలాగూ లేదు. జనసేన పార్టీ ద్వారా జనవాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల కష్టాలు కన్నీళ్లు తెలుసుకుందామని మేం భావిస్తే, దానిని అడ్డుకునేందుకు రకరకాల కుట్రలు చేస్తారు. ఆపదలో ఉన్నవారు, దివ్యాంగులు అలాగే కష్టాల కడలిలో ఉన్న వారు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి తమ బాధలు చెప్పుకొని స్వాంతన పొందుతున్నారు. వారికి జనసేన పార్టీ తరఫున వీలైనంత సాయం అందిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని కూడా మీరు అడ్డుకోవడానికి విశాఖపట్నంలో చేసిన కుట్రలు అందరికీ తెలుసు. కనీసం ప్రజల సమస్యలు వినేందుకు మీకు ఎలాగూ మనసు లేదు. కనీసం మమ్మల్ని అయినా వారి సమస్యలు వినకుండా చేస్తున్నారు. ఇదేనా మీరు చేసే అద్భుతమైన పాలన..? ఈ నెల 12, 13, 14 తేదీల్లో జగనన్న ఇళ్ల విషయంలో చేయబోయే ఆడిట్ లో ప్రజలు ఇళ్ల విషయంలో పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం. రాష్ట్రంలోనే అతి పెద్దదిగా కాకినాడ లే అవుట్ ఉంది. ఇక్కడ పనులు ఏవి జరగటం లేదు. నియోజకవర్గాల వారీగా నాయకులు జగనన్న కాలనీలు సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలిస్తారు" అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, పార్టీ నేతలు కళ్యాణం శివ శ్రీనివాస్, శెట్టిబత్తుల రాజబాబు, తుమ్మల బాబు, మేడా గురుదత్ ప్రసాద్, వేగుళ్ల లీలా కృష్ణ, బండారు శ్రీనివాసరావు, మర్రెడ్డి శ్రీనివాస్, సంగిసెట్టి అశోక్, పోలాసపల్లి సరోజ, జయలక్ష్మి, మేడిసెట్టి సూర్యకిరణ్, సత్య తలాటం, సిరంగు శ్రీను తదితరులు ఉన్నారు.

**ప్రతి కార్యకర్తనూ కుటుంబ సభ్యుడిగా భావించే నాయకుడు పవన్ కళ్యాణ్**

జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకొని ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన సభ్యుల కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున ప్రమాద బీమా చెక్కులను ఈ సందర్భంగా మనోహర్ అందజేశారు. కత్తిపూడికి చెందిన రైతు జీలకర్ర కృష్ణ జనసేన పార్టీలో క్రియాశీలకంగా పని చేసేవారు. ఇటీవల జరిగిన ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో పార్టీ తరఫున రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. అమలాపురం నియోజకవర్గం పేరూరుకు చెందిన పిల్ల శ్రీనివాస్ తాపీ మేస్త్రిగా పని చేస్తూనే జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించేవారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందడంతో పార్టీ తరఫున రూ. 5 లక్షల బీమా చెక్కు బాధిత కుటుంబానికి అందజేసి ధైర్యం చెప్పారు. అలాగే కాకినాడ నగరంలోని 22వ డివిజన్ కు చెందిన వంతపాటి శ్రీనివాసరావు పార్టీలో క్రియాశీలక సభ్యులు. కూలి పనులు చేసుకునే శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందడంతో పార్టీ తరఫున రూ. 5 లక్షల చెక్కును మనోహర్ వారి ఇంటికి వెళ్లి బాధితులకు అందజేశారు.


ఆయన భార్య నాగదుర్గకు చెక్కును అందజేసి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకు న్నారు. పార్టీ తరఫున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులుగా ఉండి వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారికి మెడిక్లైమ్ చెక్కులను మనోహర్ అందజేశారు.

## వైసీపీ నుండి 50 కుటుంబాలు జనసేనలోకి చేరిక

**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** ఆళ్ళగడ్డ నియోజకవర్గం, దొర్నిపాడు మండలం, క్రిష్టిపాడు గ్రామంలో ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య సమక్షంలో జనసేనపార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి వైసీపీ పార్టీకి చెందిన 50 మంది ఎస్సీ, బీసీ, మైనారిటీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులను రాజకీయంగా ఆర్థికంగా సమాజంలో ఎదుగుదల కొరకు బడుగు బలహీన వర్గాలను పల్లకిలో ఎక్కించడానికి జనసేన పార్టీ స్థాపించారని తెలియజేశారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో ఏ పార్టీ నాయకులు కూడా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడలేదని రాజకీయ అవకాశాలు కానీ నామినేటెడ్ పోస్టులు కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులకు దూరం చేశారని, కనుక బడుగు, బలహీన వర్గాలకు జనసేన పార్టీలో కీలక పదవులు కూడా ఆయా వర్గాలకే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాలే లేకుండా అణచివేతకు గురి చేస్తున్న పవన్ కళ్యాణ్ ధైర్యంగా ప్రజాసమస్యల మీద పోరాటం చేస్తూ 2024 సార్వత్రిక ఎలక్షన్లో రాజ్యాధికారమే దిశగా పనిచేస్తున్నారని అలాంటి నిజాయితీగల నాయకుడికి ప్రజలు కూడా ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీని ఆదరించాలని తెలియజేశారు. ఆళ్ళగడ్డ జనసేన పార్టీలో చేరిన కుటుంబాలను అధికార పార్టీకి చెందిన నాయకులు జనసేన పార్టీలో చేరితే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని బెదిరిస్తున్నారని అలాంటి తాటాకు చెప్పులకు జనసైనికులు ఎవరు భయపడరని వారి బెదిరింపులకు భయపడటానికి జనసేన పార్టీలో రోజువారి 500 కూలీకో, మందు బిర్యానీ, ప్యాకెట్లకు ఆశించి పని చేసే వాళ్ళు ఎవరూ లేరని జనసేనలో ఉన్నది కరుడుగట్టిన నిస్వార్థపు గుండెల నిండా ధైర్యం కలిగిన జనసైనికులు ఉన్నారని తెలియజేశారు.



# టీంసైనిక జేపీస్పీ ఇండో - ఎన్నారైల జూమ్ సెషన్..



**అమరావతి, (జనస్వరం) :** టీం సైనిక ఫౌండర్ అమీర్ ఖాన్ (సౌదీ అరేబియా) నేతృత్వంలో పాపోలు అప్పారావు (దుబాయ్ పారిశ్రామిక వేత్త, యూఏఈ జనసేన టీం లీడర్) అధ్యక్షతన రేఖా జివ్వాజీ (ఏపీ జనసేన వీర మహిళా చైర్ పర్సన్), రత్నా పిల్లా (తెలంగాణ వీర మహిళా వైస్ చైర్ పర్సన్), రావి సౌజన్య (కృష్ణా పెన్నా రీజినల్ కోఆర్డినేటర్), రాయపాటి అరుణ (పార్టీ అధికార ప్రతినిధి), బండి ప్రసాద్ (తెలంగాణ ఐటీ కోఆర్డినేటర్), నల్లం శ్రీనివాస్ (జనసేన ప్రముఖ నాయకులు) ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసారు. ఈ జూమ్ సెషన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని జనసైనికులు, వీర మహిళలు, లీడర్లు పాల్గొని పార్టీ గ్రౌండ్ లెవల్ లో బలోపేతం చేసే దిశలో ఎదురు అవుతున్న సమస్యలు, అధికార పక్షం నుండి ఎదురౌతున్న సమస్యలు, దాష్టీకాలు, ఇంచార్జు లేనిచోట ఏవిధంగా కేడర్ను సమన్వయం చేసుకొని వెళ్ళాలని కోరారు. పార్టీ కార్యకర్తలకు వచ్చే ఎన్నికలకు ఏవిధంగా కష్టపడాలనే అంశాలపై చర్చించటం జరిగింది. ఈ సమావేశంలో రాజంపేట ఇంచార్జ్ హరి రాయల్, నూజివీడు వీర మహిళ నాయకురాలు రామిశెట్టి తేజస్వినీ, ఒరిస్సా రాష్ట్ర జనసేన లీడర్ వీఎస్ఎం శ్రీరామ్, విజయవాడ దుర్గ గుడి ధార్మిక మండలి మెంబర్, 5వ డివిజన్ ఉపాధ్యక్షురాలు నిట్ల ఉమా మహేశ్వరి, ఆరుగోలను జనసేన లీడర్ బాదం నాని (హైదరాబాద్), టీం సైనిక గ్రూప్ లీడర్లు రాజమండ్రి నుండి సుధాకర్, ఒంగోలు నుండి పరుచూరి అవినాష్ నాయుడు, ఎన్నారైలు సాయి కృష్ణ తేజ (యూఎస్ఏ, ఎంఎస్ స్టూడెంట్), దుబాయ్ నుండి రవి వర్మ,ముని కుమార్, కువైట్ నుండి టీం సైనిక లీడర్ విజయ్ గౌడ్, సౌదీ అరేబియా నుండి షాహిద్, గల్ఫ్ సేన నుండి నరసింహ రావు, మంగళగిరి నుండి ఆల్ జేపీస్పీ నియోజకవర్గం గ్రూప్ లీడర్ అండ్ టీం సైనిక గ్రూప్ ఎక్స్‌పర్ట్‌గా సేవలు నందిస్తున్న కొడాలి నాగ మల్లేశ్వర రావు, తణుకు మాధవ్ రాయుడు, తెలంగాణా వీర మహిళా విభాగం నుండి పార్టీ ఎక్జిక్యూటివ్ మెంబర్ ప్రభావతి, కార్యదర్శులు అరుణ కుమారి, లక్ష్మీ మొలబంటి, నాగలక్ష్మి, జగ్గయ్య పేట నుండి శైలజ, శ్రీకాకుళం నుండి బాలరెడ్డి, నెల్లూరు 5వ డివిజన్ ఇంచార్జీ రేవంత్, అలేఖ్ పృథ్వీ, భాను, నాగరాజు, ఎస్‌కే. కంతార్, రమేష్, సతీష్ మొదలగు జన సైనికులు, వీర మహిళలు, నాయకులు పాల్గొన్నారు. అతిథులు అందరూ టీం సైనిక చేసే ఆక్టివిటీస్ ను కొనియాడుతూ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయటం జరిగింది.

## కేసులు తారుమారు చేస్తే సహించేది లేదు

### పిఠాపురం ఇంఛార్జ్ మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం, (జనస్వరం) :** కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఇటీవల ఉప్పాడ కొత్తపట్నంకి చెందిన జనసేన కార్యకర్త చెక్కా దుర్గా ప్రసాద్ దండగుల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం విధితమే. అయితే గాయపర చిన దుండగులు మీద స్థనిక కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఎటెంప్టివ్ మర్డర్ కేసు నమోదు చేయకుండా సింపిల్ గా వుండే పెట్టీ కేసుగా నమోదు చేయడంతో జనసేనపార్టీ పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి మండిపడ్డారు. న్యాయ వాది సిరిపిరెడ్డి గణేష్ ని స్టేషన్ కి తీసుకుని వెళ్ళి ఆరా తీయగా పైవిధంగా చెప్పడం జరిగింది. వీటిని కేసును తప్పుత్రోవ పట్టిస్తున్న పోలీస్ వారు తమ కార్యకర్తకి న్యాయం చేయకపోతే నియోజకవర్గ కార్యకర్తలను, జనసైనికులను కలుపుకుని పోరాటం చేస్తామని, బాదితుడి సంబందించిన మహిళలను చీర లాగి జాకెట్ చించి అగౌరపరిస్తే పిట్టీ కేసులా కట్టడం అనేది ఎంతవరకు న్యాయమే పోలీసు వారు ఆలోచించాలని ప్రశ్నించారు. జనసేన కార్యకర్తపై జరిగింది ఎటెంటూ మర్డర్ దానికి సంబందించిన సెక్షన్ నమోదుదు చేయకు ఒడా నీరుకార్చడం మంచి పద్ధతి కాదని కఠినమైన సెక్షన్ క్రింద కేసు నమోదు చేయాలని పోలీసు వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యు కొత్తపల్లి మండల ప్రెసిడెంట్ పట్టా శివ, నాయకులు, జనసైనికులు, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభాగం సమావేశం



**నరసరావుపేట, (జనస్వరం) :** జనసేనపార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ భగత్ సింగ్ విద్యార్థి విభాగ సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశంలో నర్సాపేట నియోజకవర్గంలో ఉన్నటు వంటి అన్ని కాలేజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. రాబోయే 2024 ఎన్ని కల్లో జనసేనపార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో ప్రజలలో తీసుకెళ్లడానికి తీర్మానిం చడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫీజు రియంబర్స్మెంట్ సమస్యలు గురించి చర్చించడం జరిగింది. రానున్న రోజుల్లో విద్యార్థి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కువెళ్ళి ఒత్తిడి పెంచి వాటిని పరిష్కరించే విధంగా కార్యచరణ రూపొంది స్తామని తెలపడం జరిగింది. రానున్న రోజుల్లో జనసేనపార్టీ నేతృత్వంలో సయ్యద్ జలాని ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై నరసరావుపేట నియోజక వర్గ భగత్ సింగ్ స్టూడెంట్ యూనియన్ పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల సోమశంకర్, నాగ్, భగత్ సింగ్ స్టూడెంట్ యూని యన్ నాయకులు, వేములయ్య, సాయి, పుల్లారావు, శ్యామ్, మహిమ, మని, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి ఆర్టీసీ డిపో అధికారుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించిన వాసగిరి మణికంఠ



**గుత్తి (జనస్వరం) :** అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణి కంఠ పత్రికాముఖంగా మాట్లాడుతూ లక్షల రూపాయలు ఆదాయం ఉన్న గుత్తి బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడం శోచనీయం అన్నారు. ముఖ్యంగా బస్టాండ్ పైకప్పు కూలి పెచ్చులూడి పడడంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలయి ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతి నిధులు ముద్దు నిద్రలో ఉంటూ ఏమాత్రం పట్టించుకోని వైనాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. సెస్ పేరిట డీజిల్, పెట్రోలు రేట్లు పెంచడంలోను మరియు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడంలో ఉన్న శ్రద్ధ రోడ్లు వేయడంలోనూ, పాత బస్సులు స్థానంలో కొత్త బస్సులు ఏర్పాటు చేయడంలోనూ దృష్టిపెట్టాలని దశాబ్దాల చరిత్ర కలిగిన గుత్తి ఆర్టీసీ బస్టాండ్ లో వాణిజ్య కార్యకలాపాల నిమిత్తం ఉన్న స్థలాలను లీజుకు ఇచ్చిన ఆర్టీసీ అధికారులు ఆదాయాన్ని పొందుతున్నారు తప్ప, సంస్థ ద్వారా వచ్చిన ఆదాయంలో 10% కూడా ప్రయాణికుల సౌకర్యాల కోసం వినియోగించడం లేదు. కేవలం గుత్తి ఆర్టీసీ డిపో అధికారులకు ఆదాయం పెంపుపై ఉన్న శ్రద్ధ ప్రయాణికుల క్షేమం మరియు సౌకర్యాలు పట్ల లేదు. శిథిలావ్యస్థకు చేరుకున్న ఆర్టీసీ బస్టాండును పునర్ నిర్మించాలని మరి ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వం వారు మూడు రాజధానులు కడతాం, జిల్లాకు ఒక ఏర్పోర్ట్ కడతామని ప్రగల్బాలు పలకడం కాదు మొదట ఉన్న బస్టాండ్ లని బాగు చేయండి అని హితవు పలికారు. లేని పక్షంలో జనసేన పార్టీ ప్రజల పక్షాన గుత్తి పట్టణంలో శిథిలావ్యస్థలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పునర్ నిర్మించే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరికలు

**పాయకరావుపేట (జనస్వరం) :** పాయకరావుపేట నియోజకవర్గం నుంచి జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆద్వర్యంలో నక్కపల్లి మండలం కాగిత ఎంపీటీసీ అకేటి గోవిందరావు, మరియు కోటవురట్ల మండలం వైసిపి నాయకులు సింగంపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీలో చేరారు. వీరికి రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. మనోహర్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు కోసం పని చేయాలని, ప్రజా పోరాటాలతో ముందుకు వెళ్లాలని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గన్న దొర, మూర్తి, శ్రీను, ప్రసాద్,నల్లల రాజు, రమేష్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రిలో కాపు మంత్రుల సమావేశంపై తిరుపతి జనసేన నాయకులు కౌంటర్




**తిరుపతి (జనస్వరం) :** నాలుగు సంవత్సరాలు వైకాపా పాలనొచ్చినప్పటి నుండి కబ్జాలు, దోపిడీలు, అరాచకాలు, నేరాలు, పెరిగిపోయాయని ఈ బాధల నుండి విముక్తి ఎప్పుడొస్తుందా అని ఈ రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో జనసేన పార్టీ అధినేత “జనసేనాని” (పవన్ కళ్యాణ్)ఈ దోపిడి వైకాపా పాలనను ఓ మగాడిలా ప్రశ్నిస్తుంటే చూస్తున్న ప్రజలు వైసీపీని ఎదిరించే ఓ మగాడు వచ్చాడన్న ధైర్యంతో ఉన్నారని జనసేన నేతలు తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ కొనియాడారు. స్థానికి ప్రెస్ క్లబ్లో సోమవారం మీడియాతో కిరణ్ రాయల్, బత్చేన మధుబాబు, ముక్కు సత్యవంతుడు, హేమ కుమార్, కొండా రాజమోహన్, సుమన్ బాబు, హేమంత్, బాలాజీ, పురుషోత్తం రాయల్, సాయిలు మాట్లాడుతూ రాజమండ్రి ప్రాంతంలోని పాలక పార్టీ కాపు మంత్రులను హెచ్చరిస్తూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆయన కులానికే న్యాయం చేయలేదని, అలాంటిది కాపులకు ఏదో ఓరగబెడతాడని పాలక కాపు మంత్రులు జగన్ వారసులుగా మాట్లాడడం విడ్డూరమన్నారు. వైకాపా కాపులు ఇలానే వ్యవహరిస్తే, రాబోయే ఎన్నికలలో వీరిని నిజమైన కాపులు బహిష్కరిస్తారని హెచ్చరించారు, ప్రజలకు మేలు చేయాల్సిన ఈ మంత్రులు, జనసేనను టార్గెట్ గా పెట్టుకుని తిని, తాగి విమర్శించడం సరికాదని నిప్పులు చెరిగారు. తమ జనసేనానిని విమర్శించే మంత్రి బొత్స నోటికి ఆపరేషన్ చేయాలని చురకలు విసిరారు. జగన్ కు తొత్తులుగా పని చేస్తున్న కాపు మంత్రులు ఇకనైనా మారాలని హెచ్చరించారు.

## బుచ్చియ్యపేటలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**అనకాపల్లి (జనస్వరం) :** నియోజకవర్గం కశింకోట మండలం కొత్తపల్లి బుచ్చియ్యపేట గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం కాసిందేవు వెంకట అప్పారావు (అఖిల్ శ్రీను) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జనసేనాని ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖ సంఘటన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రస్తుతం వేగంగా రాజకీయ సమీకరణాలపై విశ్లేసిస్తూ రానున్న కాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా 2024 లో రెపరెపలాడేందుకు జనసైనికులుగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీకి బహుమతిగా ఇచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని కోరారు. వచ్చే నెలలో కశింకోట మండలంలో జరిగే జనసేన పార్టీ బహిరంగ సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అనకాపల్లి నియోజకవర్గ నాయకులు మంగా ఈశ్వర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కశింకోట మండల నాయకులు గొంతిన ఈశ్వరరావు గారు, కడిమి నాగ చిరంజీవి గారు, గూడెపు మణికంఠ, కలిగెట్ల వీర, కాయల బాబు రావు, అనకాపల్లి పట్టణ నాయకులు మద్దాల రాంజీ, వై సాయి ధర్మ, గొన్నా చంటి, పడాల యస్వంత్, మరియు కొత్తపల్లి బుచ్చియ్యపేట గ్రామ జనసైనికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి, వైసీపీ నుంచి జనసేనలోకి చేరికలు



**పాయకరావుపేట, (జనస్వరం) :** నక్కపల్లి మండలం వేంపాడు గ్రామానికి చెందిన వైసీపీ మరియు టీడీపీ పార్టీకి చెందిన సుమారు 50 మంది దళితులు జన సేన పార్టీకి ఆకర్షితులై జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వ ర్యంలో పార్టీలోకి చేరారు. వీరికి బుజ్జి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బుజ్జి మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే పార్టీ నుంచి, నా నుంచి మీకు ఏ విధమైన సహాయం కావలసి వచ్చిన నిరంతరం అందుబాటు లో ఉంటానని జనసైనికులకు వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిరియాల అప్పారావు, తాతపూడి రాంబాబు, కాంద్రకోట నూకరాజు, నాగన్న, లోవరాజు, యేసు, రమణ,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ జనసైనికులు



**కృష్ణా (జనస్వరం) :** గుడివాడ పట్టణ నీలా మహల్ రోడ్లో గత కొంతకాలం నుంచి ఒంటరిగా జీవిస్తున్న గేదెల లక్ష్మి అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు గుడివాడ పట్టణ జనసైనికులకు తెలియపరచగా వెంటనే స్పందించిన జనసైనికులు పోలీసువారికి సమాచారం అందించి ఆ మృతదేహా నికి అంత్యక్రియలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జన సేన నాయకులు మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ కొందరి జీవితం లో రక్త సంబంధాలు కూడా దూరం అయ్యి నేడు ఆర్థిక బంధాలు అయ్యేంతగా అభి వృద్ధి చెందుతున్నారు. అందుకే ఇలా అనాథులుగా ఈ మరణాలు జరుగు తున్నాయని, నా అనే బంధాలకు దూరం అయి తనువు చాలించిన ఈ వృద్ధ తల్లికి ఒక కొడుకుగా నా బాధ్యత తీసుకొని అంత్యక్రియలు చేయడం జరిగిందన్నారు. మానవసేవే – మాధవ సేవ అనే నినాదంతో జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కుల మతాలతీతంగా సేవ కార్యక్రమలు చేస్తున్న మా జనసైనికులను మీ నిండు మనసుతో మమ్మల్ని ఆశీర్వదించలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్ గారికి మా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అయ్యప్ప, సురేష్, గంట అంజి, చరణ్, జగదీష్, షేక్ కరీం, మరియు డాన్స్ మాస్టర్ ఆర్య పాల్గొన్నారు.

## జనసేన మైలవరం నియోజకవర్గ కార్యకర్తలతో అక్కల రామ్మోహన్ రావు సమావేశం




**మైలవరం (జనస్వరం) :** జి కొండూరు మండలం నాయకులు బత్తిన శ్రీనివాస్ ఇంటి వద్ద.. జి కొండూరు మండల అధ్యక్షులు వైఎల్ నరసింహారావు అధ్యక్షతన జనసేన మైలవరం నియోజకవర్గం జన సైనికుల సమావేశం నిర్వహించడం జరిగింది.. దీనికి ముఖ్యఅతిథిగా జనసేన మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు పాల్గొనడం జరిగింది. జనసేన పార్టీ విధానాల గురించి ఇకముందు చేయబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొలియ శెట్టి శ్రీకాంత్, చింతల లక్ష్మి, మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రమయ్య.. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ, జనసేన నాయకులు వైఎన్ఆర్ సుందరం రెడ్డి, నాగబాబు, కార్యకర్తలు సునీల్. నజీర్ మహేష్. రామకృష్ణ. క్రాంతి మహేష్. శ్రీనివాస్. ప్రభాకర్ సురేష్. సుజాత. స్వామి చక్రధర్. రాము వెంకట స్వామి వివిధ మండల కార్యకర్తలు పాల్గొనడం జరిగిం.ది ఈ కార్యక్ర మంలో భాగంగా సోషల్ మీడియాలో జనసైనికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

## కదిరి 34వ వార్డు సమస్యలను జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్‌కు విన్నవించిన సామాన్య ప్రజలు



**కదిరి టౌన్ (జనస్వరం) :** 34వ వార్డు నందు జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలతో ఆ వార్డు సమస్యలపై చర్చించడం జరిగింది. వారు మాట్లాడుతూ రోడ్లు, కాలువలు, వీధి దీపాలు లేవని, పాములు ఎక్కువగా తిరుగుతూ ఉంటాయని, స్కూల్లో కూడా ఎక్కువగా చెట్లు, గడ్డి పెరిగి పాములు అక్కడ ఎక్కువగా ఉన్నాయన్నారు. దాని వలన చిన్న పిల్లలు బడికి వెళ్లాలంటే భయపడుతున్నారన్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని తెలియజేసారు. మీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6.11.2022 న మీవార్డులో జనసేన.. జనబాటకార్యక్రమం నిర్వహించి వార్డులో ఉండే సమ స్యలపై మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని, పరిష్కరించని పక్షంలో ధర్నాలు చేస్తామని కదిరి జనసేనపార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాదు తెలియజే యడం జరిగింది.

## వైసీపీ పార్టీలోని పాలేరు కాపు ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు కాపులకు రాజ్యాధికారం రానివ్వరా?

**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రిలో పాలేరు కాపు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ముఖ్యంగా వైసీపీ బానిస పాలేరు కాపులైన పేర్ని నాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, కొట్టు సత్యనారాయణ, బొత్స సత్యనారాయణ, తోట త్రిమూర్తులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు సమావేశం ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ కాపు జాతిని మోసం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి పదవి కోసం కాకుండా వేరే ఎవరినో ముఖ్యమంత్రి చేయడానికి కాపులను వాడుకుంటున్నారని నోటికొచ్చినట్టు వాగుతున్నటువంటి వైసీపీ పాలేరు కాపులకు సూటిగా ప్రశ్నించారు. కాపులను బిసిల్లో చేర్చాలని జగన్ రెడ్డిని ఎందుకు డిమాండ్ చేయడంలేదని ప్రశ్నించారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్స్ కోసం ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయడంలేదు ? ప్రతీ సంవత్సరం కాపు కార్పొరేషన్ కు 2000 కోట్లు ఇస్తానని వాగ్దానం చేసి ఇంత వరకు ఒక్క పైసా కూడా ఇవ్వని ముఖ్యమంత్రిని అడిగే దమ్ములేదా? కాపు నేస్తం అర్హులైన కాపులందరికి ఇవ్వాలని ముఖ్యమంత్రిని ఎప్పుడైనా అడిగారా అంటూ విరుచుకపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మోడీ అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన వాటిలో గత ప్రభుత్వం కాపులకు 5 శాతం ఈబీసీ కోటా కింద రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు ఆమోదం చేస్తే జగన్మో




హన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ బిల్లును రద్దు చేయడాన్ని ఈ పాలేరు కాపులు జగన్మోహన్ రెడ్డిని ఎందుకు ప్రశ్నించలేదు అప్పుడు మీకు కాపు జాతి, కాపు జాతిలోని నిరుద్యోగ యువత గుర్తుకు రాలేదని ప్రశ్నించారు? కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి అన్ని కులాలకు ఇచ్చినటువంటి సంక్షేమ పథకాల రుణాలను కార్పొరేషన్ కింద చూపి కాపులు మోసం చేయడం కాదా అని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషుని ప్రశ్నించారు. కాపు జాతిని ఇలా అన్ని విధాలుగా మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి వైసీపీ ప్రభుత్వానికి వైసీపీలోని పాలేరు కాపు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు కాపులే కాకుండా అన్ని సామాజిక వర్గాలను మోసం చేసిన వైసిపికి ఓట్లు అడిగే అర్హత కోల్పోయారని ముఖ్యంగా పవన్ కళ్యాణ్‌ని వ్యక్తిగతంగా దూషిస్తున్న పాలేరు కాపు ప్రజాప్రతినిధులకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా చేసే బాధ్యతను కాపు యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు. వైసీపీలో 26 మంది పాలేరు కాపు ఎమ్మెల్యేలు, 3 ఎంపీలు, 5 మంది శాసనమండలి సభ్యులు ఉండి కూడా కాపులను మోసం చేసినటువంటి జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించే దమ్ము లేక, మంత్రి పదవుల కోసం పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం మీద మాట్లాడుతూ బానిస బతుకు బతుకుతున్న మీరు కాపు జాతి గురించి మాట్లాడే అర్హత కూడా మీకు లేదని వైసీపీలో ఉన్న పాలేరు కాపులు జగ న్మోహన్ రెడ్డికి ఊడిగం చేస్తూ బానిస బతుకు బత కండి తప్ప కాపు జాతిని అంతా తీసుకెళ్లి జగన్మో హన్ రెడ్డి కాళ్ళ కింద పెడతామంటే కాపు జాతి మిమ్మలను సహించదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ స్థాపించింది ఎవరి పల్లకి మోయడానికి కాదని బడుగు బలహీన వర్గాలను పల్లకి ఎక్కించడానికి వారిని సామాజికంగా, రాజకీ యంగా, ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలబెట్టడాని కనీ, పవన్ కళ్యాణ్ వెంట కాపులే కాకుండా ఎస్టి, ఎస్సీ, బీసీ, మైనారిటీ సోదరులు అండగా ఉండా రని తెలియజేశారు. 2024లో జరగబోయే సార్వ త్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో జనసేన జెండా ఎగర పోతుందని, పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాబోతు న్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, బావికాడి గుర్రప్ప, ఆంజనేయులు, చైతన్య, నాగేంద్ర, వెంకటరామయ్య పాల్గొన్నారు.

## భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న ఉప ముఖ్యమంత్రి : యుగంధర్ పొన్న

**కార్వేటి నగరం (జనస్వరం) :** మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు శోభన్ బాబు నియోజకవర్గ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ యుగంధర్ మాట్లాడారు. ప్రజా సమస్యల మీద ఈ మూడున్నర సంవత్సర కాలంలో ఎన్నో ప్రజా పోరాటాలు చేశామని, నియోజకవర్గంలో ఎక్కడ ప్రజా సమస్యలు ఉంటే, ఎక్కడ ప్రజల ఆర్తనాదాలు వినిపిస్తాయో, ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడుతుంటారో అక్కడికి వెళ్లి తన పరిధిలో సహాయ సహకారాలు అందించామన్నారు. మండల నాయకులు మాట్లాడుతూ మా నాయకుడి మీద కేసులు పెట్టడం అక్రమంగా అరెస్టు చేయాలనుకోవడం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమే దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, మా ఇంచార్జ్ యుగంధర్ పొన్నకి, నియోజకవర్గ జనసేన నాయకులకు పోలీసులు అంటే చాలా గౌరవం మని తెలిపారు. పోలీసులకు కూడా మేము చెప్పటం ఏమిటంటే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఉన్నత భాగం పోలీసులది, మీకు ఏదైనా అధికార పార్టీ నుంచి ఒత్తిడి ఉంటే మీరు వారికి సర్ది చెప్పాలి, ఇలాంటి అప్రజాస్వామికమైన వాటికి సహకరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అని తెలియజేశారు. ఇలాంటి అప్రజాస్వామికమైన వాటిని జనసేన పార్టీ ఎప్పుడు వ్యతిరేకిస్తుంది మా రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ప్రజాస్వామ్యబద్ధంగా నడిచే జన సైనికులమైన మేము ఇలాంటి అక్రమ కేసులను పెట్టడాన్ని ఖండిస్తున్నాము. ఈ కార్యక్రమంలో వెదురుకుప్ప మండల అధ్యక్షులు పురుషోత్తం, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, కార్వేటినగరం టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, ప్రధాన కార్యదర్శులు కావలి సతీష్, చంద్రమౌళి, కార్యదర్శులు సూర్య నరసింహులు, మణికంత, చిరంజీవి, జిల్లా సంయుక్త కార్యదర్శి కోలార్ వెంకటేష్, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, శేఖర్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.




## వైసీపీ కాపు ప్రజా ప్రతినిధులు వాఖ్యలను ఖండించిన ఎంపీటీసీ అనురాధ



**మండపేట (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వంలో ఉన్న కాపు మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించడానికి సమావేశమవడాన్ని వ్యతిరేకిస్తూ ఎంపీటీసీ గొల్లపల్లి అనురాధ మీడియా సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేస్తూ నిరసన తెలియచేసారు జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కాపు ప్రజా ప్రతినిధులంతా ముందు కాపులకు ఇచ్చిన హామీలను అమలు పరిచేలా మీ జగన్మోహనరెడ్డిని నిలదీసి అప్పుడు మాట్లడాలని, ప్రతి సంవత్సరం కాపు కార్పోరేషన్ కు 2000కోట్ల రూపాయిలు జమచేసి ఖర్చుపెడతానన్న హామీ ఏమైందని, అలాగే ఈ డబ్ల్యుసి కింద కాపు లకు గత ప్రభుత్వం ఇచ్చిన 5% రిజర్వేషన్స్ ఎందుకు అమలు చేయడం లేదో అడగాలనికోరారు. అదేవిధంగా గత అసెంబ్లీ కాపులను బిసిల్లో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానించి కేంద్రానికి పంపిన తీర్మానం ఏమైదని మీ అధినేతను అడిగి కాపు కులానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. అప్పుడు జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రశ్నించండి. అంతే గాని మీ ఇష్టానుసారం మా నాయకునిపై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమని, రేపు కాపు ల ఓట్లు అడగడానికి ఎలా వస్తారో చూస్తామని వారిని హెచ్చరించారు.

## కాపులకు వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం



**విజయనగరం (జనస్వరం) :** రాజమండ్రిలో వైసీపీ నిర్వహించిన కాపు సభ లో, కాపులకు జరిగిన అన్యాయం గురి ంచి ఏమాత్రం ప్రస్తావించకుండా అంతా బాగుంది అన్న రీతిలో వ్యవహరించిన వైసీపీ కాపు మంత్రుల తీరును నిరసిస్తూ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు విజయనగరం జనసేన పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ అను సరిస్తున్న కాపు వ్యతిరేక విధానాల గురించి, కాపులకు ప్రస్తుత వైసీపీ ప్రభు త్వంలో జరుగుతున్న అన్యాయాల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావే శంలో కాపు నాయకులు మోపాడ అనిల్, మజ్జి శివశంకర్, మాత గాయత్రీ, కృష్ణవేణి, ముత్యాల నాయుడు, ఎర్నాగుల చక్రవర్తి, లోకల్ బాయ్ ప్రసాద్ ఇంకా చాలామంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన, ఫోన్ ఫిర్యాదుల కార్యక్రమాలు వైసీపీకి ఓట్ల తొలగింపుకి ఉపయోగపడుతున్నాయి

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 169వ రోజున 48వ డివిజన్ కోట మిట్ట సుబ్రహ్మణ్యస్వామి గుడి వెనుక ప్రాంతంలో నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భం గా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభు త్వాల హయాంలో గ్రీవెన్స్ డే, 1100 ఫోన్ ఫిర్యా దుల కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రాగానే స్పందన పేరుతో మార్చిందని, తాజా గా ప్రజాసమస్యలను ఫోన్ చేసి ఫిర్యాదు చేయొ చ్చంటూ కొత్త నెంబర్ ని ఇచ్చిందని, ఇదంతా పెద్ద డ్రామాలా మారిందని దుయ్యబట్టారు. ఈ ప్రాంతం లో పర్యటిస్తుంటే స్థానికులు కొందరు గతంలో ఉండే 1100 నెంబర్ కి ఫోన్ చేస్తుంటే తెలంగాణ రాష్ట్రానికి ఫోన్ కనెక్ట్ అవుతుందని, ఏపీ నెంబర్ కి ఎన్నిసార్లు ఫోన్ చేస్తున్నా సరిగ్గా కలవడం లేదని తెలిపారన్నారు. పోనీ ఈ స్పందనలో, ఫోన్ ఫిర్యా దుల్లో ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారా అంటే లేదని, గతంలో ఫించన్, రేషన్ కార్డులు ఇలా ఏ ఫిర్యాదులు ఉన్నా పరిష్కారం అయ్యేవని కానీ ఇప్పు డు వార్డు సచివాలయాలకు ఫిర్యాదులను బదిలీ చేసి ప్రజలు సచివాలయాల చుట్టూ తిరిగేలా చేస్తున్నారన్నారు.
స్పందన ఫిర్యాదుల్లో ఆధార్ ను అను సంధానం చేస్తున్నారని, సమస్యలు పరిష్కారం కాని ప్రజలు, ఫిర్యాదుల ఆధారంగా ప్రభుత్వం పై అస హనంతో ఉన్న ప్రజలు, వైసీపీకి ఓటేయరు అని గ్రహించి సంబంధిత ఓట్లను కూడా తొలగిస్తు న్నారని కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిఖిల్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ జనసేన నిరసన



**సూర్యాపేట (జనస్వరం) :** చివ్వేంల మండలానికి చెందిన గిరిజన యువకుడు న్యాయశాస్త్ర విద్యార్థి ధరావత్ నిఖిల్ అక్టోబర్ 9వ తేదీ అర్ధరాత్రి మిస్సింగ్ అయి 11వ తేదీ శవమై చిలుకూరు మండలం, కట్టకొమ్ముగూడెం వద్ద నాగార్జునసాగర్ కాలువలో శవమై తేలాడు. ఇప్పటి వరకు నిందితులను తట్టుకోకుండా చర్యలు తీసుకోకుండా ఆ కుటుంబానికి న్యాయం చేయకుండా ఉన్నారు.. ఆ కుటుంబానికి న్యాయం జరగాలని జనసేన పార్టీ నాయకులు నిరసనలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వర రావు, ఉపాధ్యక్షులు అందే శీను, చింతల నాగార్జున, ప్రధాన కార్యదర్శి కాంపల్లి వెంకట్, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పవన్ ఆల్వాల, విద్యార్థి విభాగ కోఆర్డినేటర్ గోపీనాథ్ పటేల్, ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు రామగిరి శివ సాయి, ఉపాధ్యక్షులు పున్నం రాంబాబు, విద్యార్థి విభాగ కోఆర్డినేటర్ మనోజ్ జిల్లా నాయకులు చెరుకుపల్లి రామలింగం, గుడిసె గౌతమ్, శ్రీకాంత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు - బస్కి జాకర వలస గ్రామంలో వీధిలైట్లు కల్పించాలి

**అరకు (జనస్వరం) :** నియోజకవర్గం కేంద్రం బస్కి పంచాయితీ పరిధిలో గల జాతర వలస గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం 7 గంటల సమయంలో ఆయా గ్రామంలో జనసేన బృందం పర్యటించారు. గ్రామస్తులతో సమావేశమై గ్రామ సమస్యలు పట్ల చర్చించారు. ఆయా గ్రామాల్లో వీధిలైట్స్ లేక గ్రామస్తులు చీకటిలో మగ్గుతున్నట్లు తెలిపారు. ఇంతే కాకుండా గ్రామాల్లో డ్రైనేజ్ సమస్యతో తీవ్రంగా వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడుతున్నట్టు జనసేన పార్టీ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన జనసేన పార్టీ ఈ విషయాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేందుకు మా వంతు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఈ సందర్భంగా జనసేన మాటలు జనసేన సిద్ధంతాలు గిరిజనులకు క్లుప్తంగా వివరించారు. రాష్ట్రంలోని జగన్ రెడ్డి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలిపారు. అనంతరం జాకర వలస గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నినాదాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు బొండం లక్ష్మణ రావు, బంగారు రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ మంత్రుల మాట తీరు బాధాకరం : దారం అనిత



**మదనపల్లి (జనస్వరం) :** అమరావతి రైతుల పాదయాత్ర దిగ్వి జయంగా కొనసాగుతోందని వారికి అడుగుడుగునావైసీపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ఆమె మాట్లాడుతూ అమరావతి రైతుల పాదయాత్ర ఎక్కడికి వెళ్లినా స్వాగత సత్కారాలు పూల వర్షాలు కురిపిస్తున్నారు. అలుపెరుగని వారి పోరాటంలో ప్రజలంతా కలిసి నడుస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలు పూర్తి మద్దతు తెలుపుతున్నారు. ఒక వైసీపీ పార్టీ తప్ప ఆ పార్టీతో పని ఉన్న వారు తప్ప ప్రభుత్వంతో ఏమైనా లబ్ధి ఉంటుందని అనుకునేవారు తప్ప మిగతా అందరూ మద్దతిస్తున్నారు. కానీ ఇప్పుడు వైసీపీ మంత్రులు మాత్రం ఉన్నట్టుండి నోరు పారేసుకుంటున్నారు. ఒకవేళ మూడు రాజధానులు కావాలనుకుంటే కోర్టు ఏమి చెప్పింది అర్థం చేసుకోండి. బొత్స సత్యనారాయణ గారు ఉత్తరాంధ్ర పై దండయాత్ర అంటారు. కమ్మరావతి అంటారు. అసలు ఈయన ఒక మంత్రి సీనియర్ మంత్రి గా ఉండి ఇంత సీనియర్ నాయకుడిగా ఎలా ఎదిగాడో మనందరం చూసాం. మరి ఇప్పుడు కేవలం జగన్మోహన్ రెడ్డి ఇచ్చే ఈ చిన్న మంత్రి పదవి కోసం ఇతని అనుభవాన్ని మొత్తం ముఖ్యమంత్రి పాదాల వద్ద తాకట్టు పెట్టేశారు. మీరు మూడు రాజధానులు అంటే ఊరుకోం అంటున్నారు. ఏం చేస్తారు? న్యాయమూర్తుల పైన కేసులు వేస్తారా లేదా న్యాయమూర్తులు అరెస్ట్ చేయమని పోలీసుకి ముందుగానే చెప్పారా? సీనియర్ మంత్రి, ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రి అర్హత ఉన్న మంత్రి మీరు నిన్న కాపు సమావేశానికి వైఎస్ఆర్సిపి తరఫున హాజరైన మంత్రుల్లో మీరు ఉన్నారు. ఒక కాపు అయుండి కూడా కాపులను నిర్లక్ష్య వైఖరిలో చూస్తూ ఒక పక్క ద్రోహం చేస్తున్నారు. కాపులకి మరోవైపు కాపులకి మేము ఇది చేస్తాం. అది చేస్తామని చిలక పలుకులు పలుకుతున్నారు. ఇది మీకు తగదు మీరు ఇలా మాట్లాడటం మీకు అవసరమా ఇప్పటికైనా మీరు ఒక మంత్రి అని గుర్తుపెట్టుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటదని జనసేన పార్టీ తరపున తెలియజేస్తున్నామని అన్నారు.

# జనసేనపార్టీలోకి చేరికలు



**ధర్మవరం (జనస్వరం) :** జన సేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి జన సేన పార్టీ లోకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూ దన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని 39 వ వార్డ్ రామ్ నగర్ కు చెందిన 10 కుటుంబాలు చేరడం జరిగింది. చేరిన వారి పేర్లు దాసరి రామకృష్ణ, కుండ పరమేష్, పూజారి రాము, కొప్పల సురేష్,పడగిరి దేవా,కుండ బాలకృష్ణ మరియు మొదలగున వారు,ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి కార్యకర్త సైనికుడిలా గా పనిచేసి జనసేన పార్టీని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్మిద్దామని చెప్పి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లుమడుగు కాసిం వలి, పోతిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, ధర్మవరం రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనంత వెంకట్రామిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోండి

## బొమ్మన పురుషోత్తం రెడ్డి



**అనంతపురం అర్బన్, (జనస్వరం) :** నియోజకవర్గ ఎమ్మెల్యే అనంత వెంకట్రా మిరెడ్డి అనంతపురం జిల్లాలో మిమ్మల్ని 9 నంబర్ల నాయకుడు అంటారు. అలాంటి మీరు పవన్ కళ్యాణ్‌ని వీకెండ్ పొలిటీషియన్ అంటున్నారు. ప్రజలతో ఓట్లు వేయించుకుని ఎప్పుడు ఎవ్వరికి ఇవ్వని మెజారిటి మీ ముఖ్యమంత్రికి ఇస్తే ఎప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌లో పడుకుని నిద్ర లేచి ఎప్పుడో నెలకొకసారి బయటకు వచ్చే ముఖ్యమంత్రిని ఏమనాలి అది కూడా జనాల్లోకి వచ్చేటప్పుడు పరదాలు కట్టి బయటకు వచ్చే ముఖ్యమంత్రిని ఏమనాలి అని అనంతపురం జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బొమ్మన పురుషోత్తం రెడ్డి అన్నారు. జనసేన పార్టీ సామాన్యుల పార్టీ పార్టీ నడపడానికి ప్రజల కోసం ఆపదలో ఉన్నవారికి సాయం చేయడానికి తన సొంత కష్టం పై బ్రతికే పవన్ కళ్యాణ్‌ని విమర్శిం చడం పద్దతి కాదు. తన సొంత డబ్బులతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు సాయం చేస్తున్న మహెూన్నత వ్యక్తి జనసేన అధినేత పవన్ కళ్యాణ్. మీరు ఎలక్షన్లలో ఇచ్చిన హామీలు అమలు చేసాము అంటున్నారు కదా సంపూర్ణ మద్య పాన నిషేధం, సీపీఎస్ విధానం రద్దు ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. అధికారం కోసం అడ్డ దారులు తొక్కే మీరెక్కడ తన కష్టార్జితం ప్రజలకోసం రైతుల కోసం వెచ్చించే పవన్ కళ్యాణ్ ఎక్కడ అని అన్నారు.

# కాపు జాతిలో పుట్టి ఊడిగం చేయటం ఇప్పటికైనా వైసీపీ నాయకులు మానుకోండి

## కళ్యాణ్ ముత్యాల



**ప్రకాశం (జనస్వరం) :** వైస్సార్సీపీ కాపు నాయకులు జగన్ పాదయాత్ర సందర్భంగా కాపులకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా వత్తిడి తేవాలని జనసేన జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాపు జాతి అభివృద్ధి మరచి జగన్ వద్ద బానిసలుగా మారి జనసెన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఆరోపణలు చేయటమే లక్ష్యంగా పనిచేయటం వైసీపీ కాపు నేతలు సిగ్గు పడాల్సిన విషయమని ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే కాపులకు నాయ్యం చేస్తాను అని చెప్పి దగా చేసింది వాళ్ళ నాయకుడు జగన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. దేశంలో ఆర్థికంగా వెనుబడిన అగ్రకులాలకు కేంద్ర ఇచ్చిన 10శాతం రిజర్వేషన్‌లో ఏపీలో అత్యధికంగా ఉన్న కాపులకు 5శాతం రిజర్వేషన్ ఇవ్వాలని గత టీడీపీ ప్రభుత్వం లో శాసనసభలో తీర్మానం చేస్తే ఆవిషయాన్ని తుంగలో తొక్కింది మీ నాయకుడే కదా అన్నారు. అలానే మీ నాయకుడు అధికారంలోకి రాగానే కాపు కార్పొరేషన్ కి సంవత్సరానికి రూ.2వేల కోట్లు ఇస్తాను అని చెప్పి, ప్రభుత్వం ఏర్పడి 3ఏళ్ళు గడుస్తుంది మీరు కాపు కార్పొరేషన్‌కి ఎంత విడుదల చేసారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీలకు అన్యాయం జరగకుండా కాపులను బీసీ చేర్చే ప్రయత్నం చేస్తా అన్నారు. అది ఎంతవరకు వచ్చిందో తెలిపి మీ నాయకుడిని అడిగి కాపులకు న్యాయం చేయవలసినదిగా కోరుకుంటున్నామన్నారు. ఆలానే విదేశీ విద్యాదీవెన రాక ఎంత మంది కాపు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారో వైసీపీ కాపు నాయకులకు తెలుసా అని ప్రశ్నించారు. ముందు కాపులకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని మీ నాయకుడికి చెప్పండి, అంతే కానీ దేవుడు నోరు ఇచ్చాడు కదా అని వాగుతూ ఉంటే రానున్న రోజుల్లో కాపులు అందరూ కలిసి మీకు రాజకీయ చరమ గీతం పాడుతారని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ చెప్పింది ఒకటే బానిసత్వం వదిలి కాపుల అభివృద్ధికి పాటుపడండి అని అన్నారు. ఇప్పటికైనా మీ నాయకుడి మీద ఒత్తిడి తెచ్చి కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అలా కాకుండా కాపు జాతికి అన్యాయం చేస్తే, రానున్న రోజుల్లో ప్రభుత్వం తీవ్రపరిణామాలు ఎదురుకోవాలిసి వస్తుంది హెచ్చరించారు.

## వైసీపీ కాపు నేతలపై విరుచుకుపడ్డ జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్



**పెందుర్తి (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గం, 88 వార్డ్, నరవ గ్రామం జనసేన నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ కాపు నాయకులు అందరూ కలిసి కాకినాడలో మీటింగ్ ఏర్పాటు చేయాడని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ ప్రజాప్రతినిధులు కాపు కులస్తులకు ఏమి చేశాము వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారి జీవన సరళిలో ఏమైనా మార్పు వచ్చిందా అని వాటిపై చర్చించకుండా పవన్ కళ్యాణ్ గారు నాయకత్వ అభివృద్ధి ఏ విధంగా అణచివేయాలి, ప్రజల నుండి జనసేన పార్టీని ఏ విధంగా దూరం చేయాలి అనే విషయాలు పై చర్చించడాని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ పెట్టి 11 సంవత్సరాలు, అధికారం వచ్చి సుమారు మూడున్నర సంవత్సరాలు అవుతున్న ఎప్పుడు కాపు నాయకులు ఇటువంటి మీటింగ్ పెట్టలేదని, ఇప్పుడు పవన్ కళ్యాణ్ గారికి ప్రజా ఆదరణ చూసి ఓర్వ లేక ఇటువంటి మీటింగ్ పెట్టడం అతిశయోక్తిగా ఉందన్నారు. సంవత్సరానికి 10,000 కోట్లు కాపు కార్పొరేషన్ ద్వారా కాపు ప్రజలకు అందిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం గడిచిన మూడున్నర సంవత్సరం కాలంలో ఎంతమందికి నిధులు మంజూరు చేసాం, కాపు నేస్తం ద్వారా ఎంత మంది కాపు మహిళల జీవనసరళిలో మార్పు వచ్చిందో, ఎంతమంది కాపు బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయో ఈ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. వంగవీటి మోహన్ రంగా గారిని ప్రజలు కోల్పోయారని, రంగాని ప్రజల నుండి ఎవరు దూరం చేశారో ప్రజలకు తెలుసని, కాపులకు 10 శాతం రిజర్వేషన్ కావాలని అప్పటి ముద్రగడ పద్మనాభం గారు ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు. ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి గారిని స్టీల్ ప్లాంట్ కోసం పెద్దన్న పాత్ర వహించి ఒక అఖిలపక్షం ఏర్పాటు చేయం డన్నారు. బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వద్దాం అని అడిగితే ఇప్పటి వరకు ఎటువంటి కార్యచరణ చేయకుండా మూడు రాజధానులు అని చెప్పి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తుంటే ప్రజలు అవగాహనతో ప్రభుత్వ చర్యలను తిప్పి కొడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఎంత దిగజా రుడుగా ఆలోచిస్తుందంటే పవన్ కళ్యాణ్ గారు విశాఖపట్నం పర్యటనలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఉదాహరణ అని అన్నారు. 2024లో ప్రజలం దరూ జనసేన పార్టీనీ ఆదరించడానికి సన్నద్ధులుగా ఉన్నారని, జనసేన పార్టీని స్థాపించి పేద ప్రజలకు, సామాన్య ప్రజలకు, దనికులుకు ఒకే చట్టం అమల య్యేలాగా పరిపాలన చేస్తామని, ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా అమలు చేయా లో చూపిస్తామని, జనసేన పార్టీని ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## పవన్ కళ్యాణ్‌కి జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలి

### అనంతపురం జనసేనపార్టీ సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంటి దగ్గర, జనసేనపార్టీ ఆఫీస్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తులు గత రెండు రోజులుగా రెక్కి నిర్వహిస్తున్న సందర్భంగా, అధినేత వ్యక్తిగత సిబ్బంది జూబ్లీ హిల్స్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేయటం జరిగింది. దీనిపైన పూర్తి వివరాలు ఇంకా రావా ల్సిన అవసరం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రెడ్డి వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వాహనంగా ఒకటి గుర్తించినట్లు, మరోక వాహనం గుజరాత్ రాష్ట్ర రిజి స్ట్రేషన్ తో ఉన్నట్లు తెలుస్తున్నది. ఏది ఏమైనా దీని పైన తెలంగాణా పోలీసులు పూర్తిస్థాయిలో నిష్పక్షపాతమైన విచారణ జరిపి, వాస్తవాలను బహిరంగ పరచాలని జనసైనికుల తరపున బలంగా డిమాండ్ చేస్తూన్నామని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోవాలి తప్పితే, భౌతిక దాడులకు పాల్పడితే మాత్రం, రాష్ట్రంలో దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, రాజకీయాలలో వ్యక్తిగత దాడులు, భౌతిక దాడులు మంచి పద్ధతి కాదని, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు మన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత యొక్క అవశ్యకతపై దృష్టి పెట్టాలని వైజాగ్ సంఘటన జరిగిన తరువాత భద్రత ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. పవన్ కళ్యాణ్ కి రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజాదరణ రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయ శత్రువులు ఎక్కువగా ఉండటం వల్ల పవన్ కళ్యాణ్ కి ప్రాణహాని ఉంటుందని భావించాలి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మనకు అంటే జనసేన పార్టీకి పొత్తులో ఉన్న బిజేపి అధినాయ కత్వంపై వత్తిడి తెచ్చి పవన్ కళ్యాణ్ కి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కోసం జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు అందుబాటులో ఉన్న ట్విట్టర్ ద్వారా గాని మెయిల్స్ ద్వారా గాని, ఉత్తర రూపంలో గాని ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంకి తెలియజేయండని సూచిం చారు. గత మూడు రోజులుగా జరుగుతున్న పవన్ కళ్యాణ్ నివాసం వద్ద రాజ కీయ నాయకుల శత్రువుల కదలికలు మనకందరికీ ఆందోళనకరం ఉన్నాయి. కాబట్టి ఎంత త్వరగా పవన్ కళ్యాణ్ కి జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని బాల్యం రాజేష్ తెలిపారు..

## బానిస వైసీపీ కాపు ఎమ్మెల్యేల్లారా ఖబడ్దార్




### నెల్లూరు జనసేన నాయకులు

**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం వద్ద ఈ రోజు సాయంత్రం ధర్నా జనసేన పార్టీ కాపు నాయకుల అనంతరం ప్రెస్ మీట్ జరిగాయి. వైసిపి కాపు నాయకులను వ్యతిరేకిస్తూ వారు వైసిపి బానిసలుగా వ్యవహరిస్తు న్నారంటూ ప్లకార్డులు చూపించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యవస్థను ప్రశ్నించినప్పుడల్లా కమ్యూనిటీకి చెందిన కొందరు నాయకులు చేత ఈ వైసీపీ ప్రభుత్వం దుర్భాషలాడించడం ఆనవాయితీగా మారింది. వైసీపీ నాయకులు ఎవరు కాపులకు రిప్రజెంటేటివ్స్ కాదు వారి బాధల్లో తోడు ఉండేవాళ్ళు కాదు ఎవ రు కూడా కాపులకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదు. కాపు నాయకులందరూ వారి పబ్బం గడపడానికి చూస్తున్నారే తప్ప కాపులకు ఎవరూ ప్రాతినిధ్యం వహించింది లేదు వారి సమస్యలకు అండగా నిల బడింది లేదు. వైసిపి కాపులకు రిజర్వేషన్లు కావా లని అడగలేని నాయకులు కాపులు తరపున రిప్రజె ంటేటివ్ లా..?సంవత్సరానికి 2000 కోట్ల రూపా యలు కాపులకు కేటాయిస్తానని పలికిన జగన్మో హన్ రెడ్డికి ప్రశ్నించే ధైర్యం లేని నాయకులు. ఎంతోకాలంలో అధికారంలో ఉంటూ కాపులను బీసీలో చేర్చండి అని అడిగే ధైర్యం లేని ఈ నాయ కులు కాపులకు చేసేదేమీ లేదు. కాపు నేస్తం కూడా అర్హులందరికీ వస్తున్నాయా లేదా కనీసం ఒక్క రోజై నా మీరు గమనించారా ? వీరందరూ కూడా వైసీపీ కి బానిసలు లాగా వ్యవహరిస్తున్నారు తప్ప ప్రజా ప్రతినిధులుగా ఎవరు ప్రవర్తించడం లేదు. కాపు లకు రాజ్యాధికారం దూరం చేసే విషయంలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఈ వైసీపీ కాపు నాయ కులకు కాపుల ఆగ్రహ వేశాలకు గురికాక తప్పదు. సద్దుమరిగిన కోనసీమ అల్లర్ల సాక్ష్యంగా కులమతా లను వైసీపీ ప్రేరేపిస్తుంది.వైజాగ్ అల్లర్లు సృష్టించి సామాన్యుడికి జనవాణితో అందుబాటులో ఉండే జనసేన పార్టీని అణిచివేయాలని చూస్తుంది. కాపు లను ఓట్ బ్యాంకులా మాత్రమే చూస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి కాపులందరూ సరైన గుణపాఠం చెప్పాలి. వైసిపి ప్రభుత్వానికి కాపులందరూ ఒక్క తాటిపై నడిచి సరైన సమాధానం చెప్తారు. అస మర్థ ప్రజా పరిపాలన వలన అందరూ వైసీపీని పాలను అంతమొందించాలని భావిస్తున్నారు. కుల మతాలకతీతంగా రాజ్యాధికారాన్ని అందిస్తాం అను కున్న ఒక గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ గారు. వైసీపీ నాయకులారా ఖబర్దార్ ఈసారి పవన్ కళ్యాణ్‌ని విమర్శిస్తే చెప్పు దెబ్బలు తప్పవు. కాపు నేస్తం కూడా అర్హులందరికీ వస్తున్నాయా లేదా కనీసం ఒక్క రోజైనా మీరు గమనించారా??? వీరందరూ కూడా వైసీపీకి బానిసలు లాగా వ్యవ హరిస్తున్నారు తప్ప ప్రజాప్రతినిధులుగా ఎవరు ప్రవర్తించడం లేదు. కాపులకు రాజ్యాధికారం దూరం చేసే విషయంలో ముఖ్య భూమిక పోషి స్తున్న ఈ వైసీపీ కాపు నాయకులకు కాపుల ఆగ్రహ వేశాలకు గురికాక తప్పదు. పవన్ కళ్యాణ్ గారికి కులం కంపు అంటగట్టి రాజ్యాధికారాన్ని రానివ్వ కుండా చూస్తాలనుకున్న వైసీపీ నాయకులారా ఖబ ర్దార్ ఈసారి పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తే చెప్పు దెబ్బలు తప్పవు. అనాల్సిన మాటలన్నీ అని వారి ప్రజల ఆగ్రహ వేశాలకు గురైనప్పుడు అక్రమ కేసు లు పెట్టడం పరిపాటి అయిపోయింది. కాపు పిల్ల లు చదువుకునేందుకు, విదేశీ యానం వెళ్లేందుకు అవసరమైన లోన్లు ప్రొవైడ్ చేస్తానన్న వైసీపీ ప్రభు త్వాన్ని ప్రశ్నించే ధైర్యం లేని మీరు కాపులకు ప్రతిని ధులు కారు. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మేమంతా సిద్ధంగా ఉన్నాము చావు రేవో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి చేసుకునేదాకా వెన క్కి తిరిగి చూసి సమస్య లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, రాష్ట్ర కార్యనిర్వహణ విభాగం కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, వీర మహిళా విభాగం కృష్ణ పెన్నా రివర్స్ కోఆర్డినేటర్ కోల విజయలక్ష్మి, నెల్లూ రు లీగల్ సెల్ కార్యదర్శి సుభాషిని, జిల్లా సం యుక్త కార్యదర్శిలు దశనీటి అనిల్, మళ్లీ కిరణ్, నగర కార్యదర్శిలు సుమంత్ ఆముదాల, సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు సురేష్ బొబ్బేపల్లి, జన సేన పార్టీ నాయకులు గాదం సతీష్, అజయ్ శని వారపు, శ్రీకాంత్, శివ, పసుపులేటి సురేష్, హరి కృష్ణ పసుపులేటి, దాసరి రమణ, అలహరి జీవన్, అక్కిశెట్టి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లే దారికి మరమ్మతులు చేయండి

### జనసేన నాయకులు రాహుల్ సాగర్



ఎమ్మిగనూరు, (జనస్వరం) : ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లే దారికి అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని జనసేనపార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ డిమాండ్ చేశారు. మండల నుంచి వచ్చే ప్రజలు వివిధ పనుల కోసం రోజు వందల మంది వస్తారని గుంతలమైన దారి వల్ల చాలా మంది ఇబ్బందులకు గురి అవుతున్నారని దీనికి తోడు దివ్యాంగులు కూడా తమ బండిని నడపలేక చాలా ఇబ్బంది పడుతున్నారని అధికారులు వెంటనే స్పందించి ఎమ్మార్వో ఆఫీస్ వెళ్లేదారిలో గుంతులు లేకుండా చేయాలని కోరారు.

## మడకశిర నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నాయకుల మీటింగ్



**మడకశిర (జనస్వరం) :** మడకశిర జనసేన నాయకుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం అనేది ఒక ఎస్సి నియోజకవర్గం. కానీ ఇక్కడ దళితులకు ఎలాంటి అభివృద్ధి లేదు. ఇంకా రాజరికపాలని ఈ నియోజకవర్గంలో కొనసాగుతుందని అన్నారు. ఎప్పు డు దళితులను చిన్నచూపు చూస్తే రాజకీయ నాయకులే ఉన్నారు కానీ ఎంత వరకు దళితవాడలను గాని, దళిత యువతీ యువకులు గాని ఉన్నతమైన చదు వుల కోసం గానీ వారి జీవన విధానాల గురించి గానీ ఆలోచించిన పాపాన పోలేదు. ఎక్కడ ఉన్న పాకలు అలాగే ఉన్నాయి. ఎలాంటి చదువుకోవడం గానీ మంచి వాతావరణంలో ఉండాలని భావన మా దళితవాడలకు ఉండదు. ఎక్కడ వెళ్లిన కించపరిచే మాటలు ఈ నియోజకవర్గంలో ఇప్పటికి కొనసాగిస్తున్నా యంటే ఎంతో దురదృష్టకరం. జనసేన పార్టీ మడకశిర నియోజకవర్గంలో ప్రజల సమస్యల పట్ల పోరాటానికి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎప్పుడు గళం విప్పుతుంది ఎలాంటి రాజకీయ బెదిరింపులకు గాని వ్యక్తిగత దూషణలు గాని అసభ్యకరమైన పదజాలం వాడడం మా పార్టీ సిద్ధాంతం కాదని అన్నారు. ప్రజల సంక్షేమమే యావత్ మంది ప్రజానీకానికి ఒక మంచి అభివృద్ధి కలిగిన సమాజాన్ని ఇవ్వడమే మా జనసేన పార్టీ లక్ష్యమన్నారు. ఎలాంటి సమయంలో ఎలాంటి ప్రజానీకం వచ్చి జనసేనపార్టీ అండదండలు కావాలని వచ్చిన వారికి అనుక్షణం మీ కోసం ఉంటామని బాధ్యతగల రాజకీయాన్ని చేయడానికి ప్రజల కోసమే ఉందని తెలియజేస్తున్నామని అన్నారు. గతంలో 30 సంవత్సరాల్లో రాజకీయ విమర్శలు వ్యక్తిగతగా విమర్శించిన దాఖలు ఒక వర్గం పార్టీ నాయ కులు అవినీతి వరుడు అని సంబోధిస్తున్నారు. వర్గం అవినీతికి పెట్టిన పేరు నువ్వే సంబోధిస్తావని ఇంకొక వర్గం పార్టీ నాయకులు ఎన్నడు ఇలాంటి మడక శిర నియోజకవర్గంలో ఎన్నడు కనివిని ఎరుగని రాజకీయ విమర్శలు చూస్తు న్నాం. ఎందుకు ఈ ఆరాటం ఎవరికోసం ఈ ఆందోళన. మనల్ని గెలిపించిన ప్రజానీకానికి మన ఏ విధంగా సహకారం అందిస్తున్న అని అధికార పార్టీకి ఊసే లేదు. ఇంకొక ప్రతిపక్ష పార్టీ తాను ఎంతో బాధ్యతగా వ్యవహారాల్సిన బాధ్యత ఉండి కూడా ఇలా విమర్శలకే ఆగిపోవడం ఇంతవరకు న్యాయం. ఇంతలా ఇరు పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు కదా వారి వారి పంచా యతీలో వార్డుల్లో ఇంతవరకు ప్రజా సమస్యలను తీర్చారని ఆత్మ పరిశీలన చేసుకోవాలి నోటికొచ్చినట్టు వాగుతూ ప్రజల హృదయాలు చీకరించే స్థితికి దిగ జారిపోతున్న మడకశిర నియోజకవర్గ రాజకీయాలు ప్రజలు చింతిస్తున్నారు. ఇలాంటి రాజకీయ ప్రకరణలు కులాల మీద దూషణలు లక్ష కోట్లకు అవినీతి పరులు ఇరు పార్టీల నాయకులని మడకశిర నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏంటి శూన్యం అని ప్రజలే గ్రహించే సమయం ఆసన్నమైంది. ఈ కార్యక్ర మంలో ఐటి విభాగం కోఆర్డినేటర్ ప్రసాద్, మడకశిర మండల అధ్యక్షుడు టీఏ శివాజీ, కమిటీ సభ్యులు కుమార్, చంద్ర, బలరాం, ప్రవీణ్ కుమార్, నాగార్జున, రాము, దొడ్డయ్య, కమిటీ సభ్యులు నియోజకవర్గ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజాసమస్యలపై జనసేన పాదయాత్ర

- ఈ నెల 10న కోడూరు నుంచి చిట్వేలికి
- దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలే ఆయుధం
- అధికారానికి డోకా లేదనుకునే వారికి భయంతోనే పవన్ పై రెక్కీలు
- జనసేన రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర



**రైల్వే కోడూరు, (జనస్వరం) :** దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రజల సమస్యలపై ఈనెల 10వ తేదీన జనసేనపార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించనున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. గురువారం చిట్వేలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా చిట్వేలి కోడూరు రోడ్డు ఎన్నికల హామీగానే మిగులుతుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నాలుగు సార్లు ఎమ్మెల్యే అయినా చిట్వేలి కోడూరు రోడ్డును విస్తరించలేకపోవడం విచారకరమన్నారు. గత ఎన్నికల్లో ఈ రోడ్డును ప్రధాన హామీగా ప్రజలకు గుప్పించారని, హామీని నెరవేర్చకుండా అబద్ధపు కబుర్లతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆ రోడ్డుపై ఎమ్మెల్యే ని ఎప్పుడు ప్రశ్నించినా ఒక పేపర్ చూపిస్తారని అందులో ఏమున్నదో ఎవరికి అర్థం కాలేదని అన్నారు. ఎందుకు ఇంత వరకు ఆ రోడ్డును విస్తరించలేదు తెలపాలని సూటిగా ప్రశ్నించారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రధాన సమస్యగా చిట్వేలి కోడూరు రోడ్డు మారిందన్నారు. మాదాసి నరసింహ మాట్లాడుతూ రైతుల పరిస్థితి చాలా దారుణంగా మారిపోయింది అన్నారు. ఐదు ఎకరాలు అరటి సాగు చేసిన రైతు పంట నష్టం జరిగితే ఎకరాకు 800 రూపాయలు మాత్రమే పరిహారంగా వస్తుందని చెప్పడం దారుణంగా ఉందన్నారు. ఈ విషయాన్ని అధికారులను అడిగితే వరి మినహా ఏ ఉద్యానవన పంటలేసినా పరిహారం అంతగా రాదని చెప్పారన్నారు. ఈ విషయాలు ఈ వైసీపీ ప్రభుత్వానికి తెలియవా అని ప్రశ్నించారు.

**10న పాదయాత్ర - పేర్లు నమోదు చేసుకోండి :**
ఈనెల 10వ తేదీన చిట్వేలి కోడూరు రోడ్డుపై ప్రజల మద్దతుతో పాదయాత్ర నిర్వహిస్తున్నామని, యాత్రలో పాల్గొనదలచిన వారు పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని నాగేంద్ర పిలుపునిచ్చారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కోడూరు, ఓబుల వారిపల్లి, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలాల్లో జనసేన బాధ్యులు పేర్లను రిజిస్టర్ చేసుకుంటారని చెప్పారు. ఏడవ తేదీ వరకు స్టేషన్ చేసుకునే కార్యక్రమం జరుగుతున్నన్నారు. పదవ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ప్రజా పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను 95 శాతం నెరవేర్చామని చెప్పుకుంటున్నారని అయితే మిగిలిన ఐదు శాతంలో పేలి కోడూరు రోడ్డు ఉందా అని ఆయన ప్రశ్నించారు. వీలైనంత త్వరలో జనసేన పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఐ

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, పగడాల వెంక టేష్, కంచర్ల సుధీర్ రెడ్డి, పగడాల శివ, దాసరి వీరేంద్ర, షేక్ రియాజ్, మాదాసు శివ, ఆనంద లతేజ, కడుమూరి నాగరాజు, తిరుమల శెట్టి హరి, సువారపు హరి ప్రసాద్, కొత్తపల్లి రవి, మాదినేని హరి, పవన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న జనసైనికుడికి ఆర్థిక సాయం



**పెందుర్తి, (జనస్వరం) :** నరవ గ్రామం, 88 వార్డ్, పెందుర్తి నియోజకవర్గం, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకరరావు 60వ జన్మదిన సందర్భంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో క్యాన్సర్ తో బాధపడుతున్న గవర ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శి ంచి మీకు ఎల్లవేళలా జనసేన పార్టీ అండగా ఉంటుందని మనోధర్యం ఇవ్వడంతోపాటు 10 వేలు రూపాయలు ఆర్థిక భరోసా నరవ జనసేన పార్టీ తరపున ఇవ్వడం జరిగింది. నరవ జనసేన ప్రతినిధులు మాట్లాడుతూ యవ్వనం లో ఇటువంటి వ్యాధి సోకడం చాలా బాధాకంమని, కుటుంబ సభ్యులు ఇప్పటివరకు వైద్యం కోసం చాలా ఖర్చు పెట్టారు, కావున ట్రస్ట్ సభ్యులు, సంఘాలు, ఏ ఇతర వ్యక్తులైన స్పందించి సరియైన వైద్యం కోసం ఈ యొక్క కుటుంబానికి సహాయం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్ర మంలో గల్ల శ్రీనివాస్, వబ్బిన జనార్దన శ్రీకాంత్, రాడి పెంటరావు, ఓమ్మి అప్పలరాజు, గవర రాజు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి 420 బుద్ధులు మానుకో !

- పవన్ కళ్యాణ్ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోలేకే జగన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై దాడి చేయాలనే కుట్ర చేస్తున్నాడు.
- పవన్ కళ్యాణ్ కి చిన్న హాని తలపెట్టిన ఆంధ్రప్రదేశ్ అతలాకుతలం అయిపోతుంది.
- పవన్ కళ్యాణ్ కి ఎటువంటి హాని జరగకుండా వీర మహిళలు, జనసేన నాయకులు, జనసైనికులు రక్షణగా నిలుస్తాం.
- కేంద్రం తక్షణమే పవన్ కళ్యాణ్ కి జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీని కేటాయించాలి.
- రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత

**అనంతపురం, (జనస్వరం) :** జనసేనపార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో రాయలసీమ మహిళా భాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేని వైసిపి గుండాలు ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోలేక భౌతిక దాడులు చేయాలని కుట్ర చేస్తున్నారని ఇందులో భాగంగా గతంలో కూడా విశాఖపట్నంలో జనవాని కార్యక్రమానికి వెళ్లిన పవన్ కళ్యాణ్ పై దాడి చేయాలని చూశారని కానీ అక్కడ విపరీతమైన జనసేన శ్రేణుల మధ్య వారి దాడులకు పప్పులు ఉడవని గ్రహించి గత మూడు రోజుల నుంచి హైదరాబాదులోని పవన్ కళ్యాణ్ గృహం నందు రిక్కీ నిర్వహించి అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బందితో గొడవలకు ప్రేరేపిస్తూ దాడులు చేయాలని చూస్తున్నారని పవన్ కళ్యాణ్ కి ఎటువంటి హాని జరగకుండా వీర మహిళలు, జనసేన నాయకులు, జన సైనికులు పవన్ కళ్యాణ్ కి రక్షణగా నిలుస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, వీరమహిల శైలజ తదితరులు పాల్గొన్నారు.




## కోలగట్ల గ్రామం ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించాలి

**ఆత్మకూరు, (జనస్వరం) :** ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ సూచన మేరకు ఆత్మకూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఉపాధ్యక్షులు దాడి భాను కిరణ్ ఆధ్వర్యంలో సంగం మండలం కోలగట్ల గ్రామం ఎస్సీ కాలనీ నందు తేలిక పార్టీ వర్షాలు కారణంగా ఎస్సీ కాలనీ ప్రజలు నడిచే రహదారి వర్షం నీరుతో గుంతలు, బురద మయంతో ఏర్పడడం జరిగింది. ఇప్పటికైనా కోలగట్ల గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారులు గుర్తించి ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించాలని అధికారులని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిపక్షంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఈ సమస్యలు తీర్చే దిశగా పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం మండల నాయకులు హాజరత్, గ్రామ ప్రజలు, జనసైనికులు పాల్గొన్నారు.



## బాధితుడికి ఆర్థిక సాయం

**గుంతకల్లు, (జనస్వరం) :** గుంతకల్ పట్టణం స్థానిక శ్రీలంక కాలనీలో నివాసం ఉంటున్న జనసైనికుడు లారెన్స్ కొట్టం భారీ వర్షం కారణంగా కూలిపోయింది విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ వెళ్లి పరామర్శించి అండగా 5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల దగ్గర సంఘటన ఎలా జరిగిందని ఆరా తీయగా కాలనీ వాసులు ఎన్నో ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మాత్రం మారడం లేదు అని, కేవలం మమ్మల్ని ఎలక్షన్ అప్పుడు ఓట్లు వేయించుకునేటప్పుడు మాత్రమే మా దగ్గరికి వస్తారు ఆ తర్వాత మా సమస్యలను ఎవరూ పట్టించుకోరు ఎప్పుడో 1982లో నిర్మించుకున్న మట్టి ఇళ్లలోనే మేము ఇప్పటికీ నివాసముంటున్నాము, ఏ ప్రభుత్వంలోనూ మాకు పక్కా ఇల్లులు మంజూరు కాలేదు, రాత్రి ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, లేకుంటే ప్రమాదాన్ని ఊహించుకోవడానికి భయమేస్తుందని వాపోయారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు మమ్మల్ని మనుషులుగా గుర్తించి న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. స్థానికులతో వాసగిరి మణికంఠ మాట్లా డుతూ ఈ ఘటనపై సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సాయం అందేలా జనసేన పార్టీ ప్రయత్నం చేస్తుందని భవిష్యత్తులో కూడా శ్రీలంక కాలనీలో నివాసం ఉంటున్న 35 కుటుంబాలకు పక్కా ఇల్లు నిర్మించే వరకు జనసేనపార్టీ అండగా ఉంటూ న్యాయ పోరాటం చేస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, ఆటో రామకృష్ణ, మంజునాథ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన కూలీల కుటుంబాలను పరామర్శ

**రాయదుర్గం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాళ్ మండలంలోని దర్గా హొన్నూర్ విద్యుత్ వైర్లు పడి నలుగురు కూలీలు మృతి చెందిన వారి కుటుంబాలను జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య పరామర్శించారు. అలాగే హృదయ విచారణ ఈ ఘటనపై ఆరా తీసి మృతుల, గాయపడిన కూలీల వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఒక్కక్కరికి 25లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, పక్కా ఇల్లు కట్టించాలని, భూమి లేని వారికి 2ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వానికి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. అదే సమయంలో అటుగా వచ్చిన స్థానిక ఎమ్మెల్యేతో బాధితులను ఆదుకోవాలని కోరగా నిర్లక్ష్యపు సమాధానంగా మీరు మాకు చెప్పకూడదు, మీకు హక్కు లేదు అని చెప్పడంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి ఎమ్మెల్యేని ప్రజల సమక్షంలో నిలదీయడం జరిగింది. బాధితులకు న్యాయం జరిగే రకంగా తక్షణమే 25 లక్షల రూపాయలు, వారికి పక్కా ఇల్లు కట్టించాలని నిలదీయడం జరిగింది. ప్రతిపక్షాలకు బాధితుల పక్షాన మాట్లాడే హక్కు ఉంటుందని, వారి పక్షాన పోరాటం హక్కు ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గౌతమ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, మూప్పూరి క్రిష్ణ, మారేష్, బొమ్మనహల్ మండల అధ్యక్షులు శివ రాజ్, మండల అధ్యక్షులు గోపాల్, కేశవ్, రంజిత్, మధు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## పవన్ కళ్యాణ్‌కు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలి

- పవన్ కళ్యాణ్ కు ఏమైనా జరిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే భాధ్యత
- కేంద్ర హెూంశాఖకు లిఖితపూర్వకంగా కోరుతాం, లేదంటే మా ప్రాణాలైనా అడ్డుపెట్టి కాపాడుకుంటాం..
- జనసేన నాయకులు రవణం స్వామి నాయుడు



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను గుర్తుతెలియని వాహనాలు వెంబడించిన ఘటనపై అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు రవణం స్వామి నాయుడు స్పందించారు. పవన్ కళ్యాణ్ కు ఏదైనా జరిగితే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలదే భాధ్యత అని అన్నారు. భారత దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగన రాజకీయనాయకులు పవన్ కళ్యాణ్ అని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పవన్ కు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర హెూంశాఖకు లిఖిత పూర్వకంగా కొరనున్నామని, లేదంటే మా ప్రాణాలైనా అడ్డుపెట్టి పవన్ కళ్యాణ్ ను కాపాడుకుంటామన్నారు.

## క్యాన్సర్ బాధితుడిని పరామర్శ



**అరకు, (జనస్వరం) :** అరకు నియోజకవర్గం కేంద్రంలో చిన్నలబుడు పంచాయతీ పరిధిలో గల పకనకుడి గ్రామంలో జనసేన పార్టీ బృందం ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి ముందుగా క్యాన్సర్ తో బాధపడుతున్న స్వాబి సోమను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడిని పూర్తి వివరాలు అడగగా తనకు క్యాన్సర్ వ్యాధి ఉన్నట్లు జనసేన దృష్టికి తీసుకువచ్చారు. ఆర్థిక స్తోమత లేకపోవడం వలన ప్రభుత్వం స్పందించకపోవడం వలన ఏమి చేయ లేని ఈ పరిస్థితుల్లో ఇంటికి పరిమితం అవ్వవలసింది వచ్చిందని బాధితుడు తెలిపారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా, మాదల శ్రీరాములు, అల్లంగి రామకృష్ణ, ఎల్బి రవీంద్ర తదితరులు బాధితుడికి భరోసనిస్తూ వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ లో వైద్యం కోసం బాధ్యత తీసుకొని మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై జనసేన మాటలు జనసేన సిద్ధాంతాలు క్లుప్తంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను జనంలోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శృంగవరపుకోటలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం

**శృంగవరపుకోట, (జనస్వరం) :** నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకుడు వబ్బిన సత్యనారాయణ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్‌కి శృంగవరపుకోట నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉందని వుందని తెలిపారు. గత ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీకి టికెట్ ఇచ్చిన కారణంగా ఈ సారి జనసేనపార్టీ అభ్యర్దినే పోటీలో నిలిపేందుకు సుముఖంగా ఉన్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామం, బూత్ స్దాయిలో జనసేనపార్టీ సానుభూతి పరులను గుర్తించి వారి ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అగ్రనాయకత్వం నుంచి సంకేతాలు వచ్చాయని త్వరలో నియోజకవర్గం కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.




## విద్యుత్ తీగలు పడి మృతి చెందిన కూలీల కుటుంబాలను పరామర్శించిన జనసేన నాయకురాలు పెండ్యాల శ్రీలత

- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి విద్యుత్ తీగలు తెగిపడి మహిళా కూలీలు నలుగురు మృతి
- పదేపదే ఇలాంటి ఘటనలు సంభవించినా ప్రభుత్వ అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కూలీల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్నారు
- మోటార్లకు మీటర్లు పెట్టడం మీద ఉన్న శ్రద్ధ ప్రమాదకరంగా ఉన్న కరెంట్ తీగల మరమ్మత్తుల మీద చూపించండి
- మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
- రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత



**రాయదుర్గం, (జనస్వరం) :** అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం దర్గాహెూన్నూరు గ్రామంలో చేతికి వచ్చిన ఆముధం పంటను కోయడానికి ట్రాక్టర్‌లో వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు మృతిచెందడం చాలా విషాదకరమైన విషయమని రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మృతి చెందిన జీ.రత్నమ్మ, పార్వతి, గంగయ్య వన్నక్క, బోయ శంకరమ్మ మృతదేహాలకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పుట్టకూట కోసం కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే మహిళా కూలీల మృతి చెందడం బాధాకరమైన విషయమని విద్యుత్ వైర్లు తెగిపడిన ఘటనలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఉందని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన సమాచారమని. అదే విధంగా దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెట్టడం మీద చూపే శ్రద్ధను ముందుగా విద్యుత్ తీగలు, స్తంబాలు సక్రమంగా ఉంచడం మీద పెట్టాలని అదేవిధంగా ఉడతలు కొరికాయి కాబట్టి తీగలు తెగి ఇలాంటి ఘటనలు జరిగాయన్న కారణాలు చెప్పి సమస్యను మరుగున పడేయవద్దని మృతి చెందిన ఒక్కో కుటుంబానికి 25 లక్షల రూపాయల పరిహారం ప్రకటించాలని అదేవిధంగా మృతి చెందిన కుటుంబాలు పూరె గుడిసెలో నివసిస్తున్నందువల్ల వారికి పక్కా ఇల్లు కట్టించి భూమి లేని వారికి 2 ఎకరాల భూమి ఇవ్వాలని జనసేనపార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, వీరమహిళలు సరోజమ్మ, శైలజ నాయకులు నీలారెడ్డి రామ్మోహన రెడ్డి, దండు హరీష్ కుమార్, మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంకల్పం కలిగిన నాయకులను తయారు చేయడమే జనసేనపార్టీ లక్ష్యం




**కార్వేటి నగరం, (జనస్వరం) :** కార్వేటి నగరం మండల కేంద్రంలో జనసేనపార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ సంకల్పం కలిగిన నాయకులను తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో మంచి జనసైనికులను, గొప్ప నాయకులుగా తీర్చి దిద్దుతామని తెలియజేశారు. నేటి జనసైనికులే రేపటి నాయకులని, ప్రజలకు సేవలందిం చడమే ద్యేయమని తెలిపారు. వచ్చే ఆదివారం జనం కోసం జనసేన కార్యక్రమం మొదలవు తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యోగ క్షేమాలు తెలుసుకోవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, గ్రామ సమస్యలను గుర్తించడం, దీర్ఘ కాలంగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్న సమస్యలు సహితం తెలుసుకొని వాటి పరిష్కా రం దిశగా, సంబంధిత అధికారులకు విజ్ఞాపన పత్రాలు సమర్పించడం, అవసరమైతే పోరా టాలు చేయడానికి కూడా సిద్దమని తెలిపారు. వ్యక్తిత్వ వికాస సంపన్నులు, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి కావడం ఖాయమని, జనరంజక పాలన అందించడం తధ్యమని తెలిపారు. ఈ విధంగా నియోజకవర్గమంతా పర్యటన ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, పెనుమూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, నగర కమిటీ అధ్యక్షులు రాజేష్, కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, ఎస్ఆర్ పురం మండల ఉపాధ్యక్షులు చార్లెస్ ప్రధాన కార్యదర్శులు నరేష్, వెంకటేష్, హరీష్, బాలరాజు, కార్యదర్సులు మని, సూర్య, పెనుమూరు ఉపాధ్యక్షులు గిరిదర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి బాలాజీ, కార్యదర్శులు నాగేంద్ర, రాజు జనసైనికులు పాల్గొన్నారు.

## గిరిజనుల రిజర్వేషన్ లకు తూట్లు పొడుస్తారా?

### అరకు జనసేన నాయకులు

**అరకు, (జనస్వరం) :** రాజకీయల్లో డబ్బు పరంగా, సామాజికంగా అన్నీ విధాలుగా అభివృద్ధి చెందిన బీసీ -బోయ వాల్మీకి, బెంతు, ఒరియాలను ఎస్టీల్లో చేర్చడానికి సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వం ఏక సభ్య శామ్యూల్ ఆనంద్ కమిషన్ ఏర్పాటు చేయడాన్ని జనసేనపార్టీ నాయకులు మాదాల శ్రీరాములు, జనసేన నాయకులు సాయిబాబా దూరియా తప్పు పట్టారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే గిరిజనులు అభివృద్ధిలో ఇతర వర్గాల కన్నా వెనకబడి ఉన్నారని నీళు ్ల, రోడ్లు, ఇల్లు లేని అనేక గ్రామాలతో అభివృద్ధికి దూరంగా ఉన్నారన్నారు. రిజర్వేషన్ ఫలాలు పొందలేక పోయారని, అభివృద్ధిలో ముందడుగులో ఉన్న బోయ, బెంతో, ఒరియాలు ఉన్నారని గిరిజన 33 తెగలు, 28 లక్షల మంది ఉంటే, బోయ, బెంతో, ఒరియలు కలిపి 60లక్షలు ఉన్నారని, వీరితో నిజమైన గిరిజనుల భవిష్యత్ మనుగడ ప్రశ్నర్ధకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే 52 జీవో, శామ్యూల్ ఆనంద్ కమిటీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల ఓట్లతో గెలిచిన పాడేరు, అరకు ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, పాల్గుణలు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, 52 జీవో పై వైఖరి తెలియజేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు.



## హంద్రీనీవా ప్రధాన కాలువకు నీరు అందించే నిర్వహణ విద్యుత్ కు ప్రభుత్వం దగ్గర నిధులు లేవా?

### అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



**అనంతపురం, (జనస్వరం) :** హంద్రీనీవా ప్రధాన కాలువకు నీరందించడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు నిర్వహణ బిల్లులు బకాయిలను విద్యుత్ శాఖకు చెల్లించకపోవడం కారణంగా విద్యుత్ సరఫరా లేక నీటి సరఫరా నిలిపివేశారు. అనంతపురం జిల్లాలోని కసాపురం నుంచి జీడిపల్లి రిజర్వాయర్ వరకు దాదాపుగా 80 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువ ఉంది. ప్రధాన కాలువలతో పాటు ఉపకాలములోని నీటిపై ఆధారపడి వేలాది మంది రైతులు మిరప, వేరుశనగ,మొక్కజొన్న, వరి తదితర పంటలను వేలాది ఎకరాల్లో సాగు చేస్తున్నారు. హంద్రీనీవా పరివాహక ప్రాంతంలో మెట్ట ప్రాంత రైతులందరూ బృందాలుగా ఏర్పడి దాదాపు 4 వేల పంపుసెట్లు ఏర్పాటు చేసుకుని ప్రధాన ఉప కాలవలలో నీటిని తోడుకొని పంటలకు తడులందిస్తూ పంటలను సంర క్షించుకుంటూ జీవనాధారం పొందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసి కృష్ణా పరివాహక ప్రాంతమైన శ్రీశైలం డ్యాంలో 200 టీఎంసీల వాటర్ సమృద్ధిగా ఉన్నప్పటికీ, హంద్రీనీవా పరివాహక ప్రాంతంలో 15 రోజులుగా నీరు రావడం నిలిచిపోవడం వలన, అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో నీరు అందక పంటలు దెబ్బతింటున్నాయి. రైతుబంధు, రైతుల్ని ఉద్ధరిస్తాం అని గొప్పలు చెప్పుకుంటున్న %జూ% ప్రభు త్వం జగన్మోహన్ రెడ్డి తక్షణమే కళ్ళు తెరిచి హంద్రీనీవా కాలువకు నీరు అం దించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎక్కడున్నా వయ్యా? ఏం చేస్తున్నావ్ అయ్యా? మీరు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యా ణ్ ని విమర్శించడానికి, అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డికి చిడతల కొట్టడానికి మాత్రమే కనపడుతున్నారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న సమస్యలు మీ కళ్ళకు కనపడట్లేదా? తక్షణమే హంద్రీనీవా కాల్వకు నీరు అందించకపోతే రైతుల తరపున అనంతపురం జిల్లా జనసేనపార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధ మవుతుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు లాయర్ మురళీకృష్ణ, జనసేన నాయకులు మెరుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జగన్ తనలోని ఫ్యాక్షనిస్టుని నిద్ర లేపారు

**- రాజకీయంగా ఎదుర్కోలేకే పవన్ కళ్యాణ్ పై దాడులు**

**- విశాఖలో ప్రయత్నించి విఫలమయ్యారు. ఇప్పుడు హైదరాబాద్ లో రెక్కీ పెట్టారు**

**- రెక్కీ వెనుక కడప కుట్ర ఉంది**

**- పవన్ కళ్యాణ్‌ని టచ్ చేయాలంటే లక్షలాది జనసైనికులను దాటాలి**

**- హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మాట్లాడిన జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్**




**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక, ఆయన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక వైసీపీ నాయకులు భౌతిక దాడులకు ప్రయత్నిస్తున్నారని జనసేనపార్టీ ప్రకాశం జిల్లా ఇంఛార్జి షేక్ రియాజ్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో విద్యుత్ తీసేసి కిరాయి గుండాలతో దాడి చేయాలని చూశారు. పోలీసుల సహాయంతో ప్రజలను కలవకుండా నిర్భందించాలని చూశారు. అవన్ని విఫలమవ్వడంతో పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద, కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించి దాడులకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. గురువారం హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ని చూసి ఈ ప్రభుత్వం భయపడుతోంది. విశాఖపట్నంలో ప్రభుత్వం కుట్రలు పన్ని ఇబ్బందిపెట్టే విధంగా ప్రవర్తించింది. ఇప్పుడు హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ ని అనుమానాస్పద వ్యక్తులు వెంబడించడం, ఆయన ఇంటి ముందు అర్ధరాత్రి తాగి గొడవ చేయటం వెనక ఎవరున్నారు?

**ప్రభుత్వ చెత్త పాలన బయటకొస్తుందనే జనవాణిని అడ్డుకున్నారు :**

జనవాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ చెత్త పాలన బయటకు వస్తుంటే జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. పాలనలో లోపాలను ప్రజలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొస్తుంటే తట్టుకోలేక జగన్ తనలోని ఫ్యాక్షనిస్టుని నిద్ర లేపారు. ప్రభుత్వ స్కీమ్స్ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. నిజమైన పేదలకి స్కీమ్స్ దక్కడం లేదు. రైతులు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, మహిళలు, విద్యార్థులు ఇలా ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తున్నారనే పవన్ కళ్యాణ్ పై దాడులకు ప్రేరేపిస్తున్నారు. దీని వెనక కడప కుట్ర ఉంది. భౌతిక దాడుల నుంచి ఎంతకైనా తెగించే హింసా రాజకీయాలలో వైసీపీ నేతలు ఎక్స్ పర్ట్స్. వాళ్ల అధినేత చరిత్ర ఎలాంటిది, అతని విధానం ఏమిటో అందరికీ తెలుసు. ఎన్ని ఎక్కువ బూతులు తిడితే వాళ్లకు మంత్రి పదవులు, దాడులకు పాల్పడ్డ వారికి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇస్తామన్నట్లు ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటు.

**రక్షణ కల్పించాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం :**

పవన్ కళ్యాణ్ అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు. ఒక రాజకీయ పార్టీకి అధ్యక్షుడు. అలాంటి వ్యక్తిపైనే రెక్కీ నిర్వహించారంటేనే రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దిగజారాయో అర్థం చేసుకోవచ్చు. ప్రజాస్వామ్య పరిరక్షణే జనసేన ధ్యేయం అని పవన్ కళ్యాణ్ ప్రకటిస్తే వైసీపీ నాయకుల గుండెల్లో ఎందుకు రైళ్లు పరిగెడుతున్నాయి? పవన్ కళ్యాణ్ ఏం తప్పు చేశారు? ప్రజల తరఫున నిలబడటమే ఆయన చేసిన తప్పా? దీనికి వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మచ్చుకైనా కనిపించడం లేదు. గుండాలు, రౌడీలు రాజ్యమేలుతున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దృష్టిసారించాలి. పవన్ కళ్యాణ్ కి రక్షణ కల్పించాలి. లేనిపక్షంలో ప్రతి ఒక్క జనసైనికుడు, వీరమహిళ రోడ్డు మీదకు వచ్చి కర్రలు పట్టుకొని పవన్ కళ్యాణ్ కి రక్షణగా నిలబడతారు.

**వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశే జనసేన లక్ష్యం :**

పవన్ కళ్యాణ్ ని బెదిరిస్తే బెదిరిపోయే రకం కాదు. మీరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా వాటిని ఎదురొడ్డి నిలబడే వ్యక్తి. తెల్లదొరలను తరిమికొట్టడానికి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు, మన్యం వీరుడు అల్లూరి ఎలాగైతే కంకణం కట్టుకొని పోరాటం చేశారో.. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకొని పోరాటం చేస్తున్నారు. రాష్ట్రం నుంచి గుండాలు, రౌడీలను తరిమికొట్టే వరకు ఆయన పోరాటం ఆగదు. పోలీస్ వ్యవస్థ అంటే నమ్మకం లేదని చెప్పిన వ్యక్తి కోసం పోలీసులు పనిచేస్తున్నారు. పోలీసు అధికారులకు మేము ఒకటే చెబుతున్నాం.. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి. ప్రజల తరఫున, న్యాయం తరఫున నిలబడండి. పోలీస్ వ్యవస్థపై మా నాయకుడుకి, మాకు చాలా నమ్మకం ఉంది. దానిని నిలబెట్టేలా పనిచేయండి. పవన్ కళ్యాణ్ పై దాడి చేయాలని ప్రయత్నించడం వైసీపీ నాయకుల అవివేకం. పవన్ కళ్యాణ్ ని టచ్ చేయాలంటే ముందు రాష్ట్రంలోని లక్షలాది మంది జనసైనికులను దాటుకొని వెళ్లాలని" హెచ్చరించారు.

# వైసీపీ ప్రభుత్వ అంతం ఎంతో దూరంలో లేదు

**పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**




**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 173వ రోజున 42వ డివిజన్ కోటమిట్ట సికందర్ కేఫ్ ప్రక్క వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కి అండగా నిలిచేందుకు యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధమయ్యారని, ఈ సత్యాన్ని జీర్ణించుకోలేకపోతున్న వైసీపీ ప్రభుత్వం పవన్ కళ్యాణ్ కి అండగా నిలుస్తున్న వారిని, జనసేనపార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడుతోందని అన్నారు. మంగళగిరిలోని ఇప్పటం గ్రామంలో పవన్ కళ్యాణ్ కి అండగా నిలిచిన ప్రజల ఇళ్ళను కూలగొట్టి పైశాచిక ఆనందం పొందిన వైసీపీ ప్రభుత్వ అంతం ఎంతో దూరంలో లేదని అన్నారు. నేడు పవన్ కళ్యాణ్ బాధితులకు అండగా నిలిచేందుకు బయలుదేరితే అడుగడుగునా పోలీసు బలగాలను పెట్టి అడ్డుకునే ప్రయత్నం చేసారని, రాష్ట్రం శాంతిభద్రతల విషయంలో రాజ్యాంగ సంక్షోభం దిశగా పయనిస్తోందని అన్నారు. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల తర్వాత కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని, ఇప్పుడు జరుగుతున్న ప్రతి సంఘ టనకి ధీటైన జవాబు ఉంటుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌కి ప్రాణహాని ఉంది

**జనసేన నాయకులు మైలేరి మల్లయ్య**




**ఆళ్లగడ్డ, (జనస్వరం) :** ఆళ్ళగడ్డ జనసేన పార్టీ కార్యాలయంలో ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ విశాఖపట్నం పర్యటన భాగంగా జరిగిన సంఘటనలు మరియు పరిణామాలు ప్రకారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ప్రాణహాని ఉందని, గత రెండు రోజుల నుండి పవన్ కళ్యాణ్ ని గుజరాత్ రాష్ట్రం నెంబర్ ప్లేట్ తో ఒక కారు, ఏపీ రెడ్డి డెవలప్మెంట్ కార్పొరేషన్ పేరు మీద ఒక కారు కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పవన్ కళ్యాణ్ ఇంటి ముందు రెక్కీ నిర్వహించడం పవన్ కళ్యాణ్ హత్యకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్షాలే లేకుండా చేయాలని ఆలోచన రావడం వాళ్ళ ఓటమికి నిదర్శనం అని చేతనైతే దమ్ముంటే 2024 ఎలక్షన్లలో పవన్ కళ్యాణ్ ని ఎదుర్కోవాలి కానీ ఆయనను హత్యకు 250 కోట్లు డీల్ కుదుర్చుకోవడం చేతగాని దద్దమ్మలపనేని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ ని టచ్ చేయాలంటే కొన్ని కోట్ల మంది జనసైనికులను దాటి వెళ్లాలని, ఆయనకు చిన్నపాటి ప్రాణహాని కలిగించిన వైసీపీలో ఏ నాయకుడు భూమి మీద ఉండడని ఆంధ్రప్రదేశ్ రావణ కాష్టంలో తగలబడుతుందని హెచ్చరించారు. ఆయన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకం సన్నగిల్లుతుందని పవన్ కళ్యాణ్ కి ప్రాణం ఆయనకు ముఖ్యమో కాదో తెలియదు కానీ, కోట్లాది మంది అట్టడుగు పేద, బహుజన వర్గాలకు ఎంతో ముఖ్యమని, మన రాష్ట్రానికి ఆశాజ్యోతి అయిన పవన్ కళ్యాణ్ ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని, దయచేసి పవన్ కళ్యాణ్ కి కేంద్ర ప్రభుత్వం జెడ్ ప్లస్ (%%ం) కేటగిరి భద్రత కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కేంద్ర హెూమ్ శాఖ అమిత్ షాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమ్మరి నాగేంద్ర, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, బావికాడి గుర్రప్ప, చైతన్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేతకు బులెట్ ప్రూఫ్ వాహనంతో పాటు అదనపు భద్రత కేటాయించాలి

**పత్తికొండ జనసేన నాయకులు సీజీ రాజశేఖర్**




**పత్తికొండ, (జనస్వరం) :** పత్తికొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో జరిగిన సంఘటనలు పరిణామాలు ప్రకారం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి ప్రాణి హాని ఉందనిపిస్తుంది. ఆయన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగంపై మాకు నమ్మకం సన్నగిల్లుతుంది. పవన్ కళ్యాణ్ ప్రాణం ఆయనకు ముఖ్యమో కాదో ఆయనకు తెలియదు కానీ మాలాంటి కోట్లాదిమంది అడుగడుగు పేద బహుజన వర్గాలకు ఎంతో ముఖ్యం మన రాష్ట్రానికి ఆశాజ్యోతి ఆయన. పవన్ కళ్యాణ్ ని కాపాడుకోవడం మనందరి బాధ్యత దయచేసి పవన్ కళ్యాణ్ కి కేంద్రం ప్రభుత్వం యొక్క జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కేంద్ర హెూంమంత్రి అమీషాని కోరుచున్నాం. కొందరు దుష్ట శక్తులు ఆయన మీద రెక్కీ నిర్వహిస్తూ ఉండడం దారుణమైన అంశం అని అన్నారు. వైజాగ్ లో వైసీపీ కార్యక్రమం అట్టర్ ప్లాప్ అయి పవనన్నకి ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో అధికార పార్టీ, ప్రభుత్వం జీర్ణించుకోలేక అనేక రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతోందని అన్నారు. వైజాగ్ లో పవన్ కళ్యాణ్ ని నిర్బంధం చేయడం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల మీద తప్పుడు కేసులు బనాయించడం దగ్గర నుండి పోలీసు వ్యవస్థ ప్రభుత్వ ఒత్తిడితోనే పని చేస్తుందనే విషయం అర్థమవుతుందని అన్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ పై రెక్కీ నిర్వహించే స్థితికి చేరుకున్నారంటే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో తెలుస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవ స్థపై నమ్మకం పోయేలా రాజ్యాంగ విరుద్ధ చర్యలకు ప్రభుత్వం పాల్పడు తోందని, ఈ సమయంలో రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని, పవన్ కళ్యాణ్ కి బులెట్ ప్రూఫ్ వాహనంతో పాటు కేంద్ర బలగాలను భద్రత కోసం కేటాయించాలని సిజి రాజశేఖర్ కోరారు.

## మదనపల్లి నియోజకవర్గంలో 45వ రోజు జనం కోసం - జనసేన

**మదనపల్లి, (జనస్వరం) :** ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మదనపల్లి నియోజకవర్గంలో 45 రోజులుగా జనం కోసమే జనసేన కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పల్లెల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వివిధ శాఖల అధికారులు దృష్టి తీసుకువచ్చిన ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే జనం కోసమే జనసేన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. గత ఐదు రోజులుగా ఈ పాదయాత్రలో భాగంగా సిపిఎం గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంలో సిటిఎం గ్రామంలోని మసీదు వీధిలో సుమారు 50 ఇండ్లకు డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం, అలాగే శెట్టి వారి వీధిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, గొల్లపల్లి మిట్ట వీధిలో డ్రైనేజీ వ్యవస్థ రేపు పోవడం ఎస్టీ కాలనీలో వీధి దీపాలతో పాటు చాలామందికి కనీస గృహ సౌకర్యం లేక గుడిసెలు నివసిస్తున్న సమస్యల గురించి అలాగే చాలామంది సింగల్ ఉమెన్ వీడియో పెన్షన్స్ వితంతు పెన్షన్లు సమస్యల గురించి సిటిఎం గ్రామ సచివాలయంలోని సచివాలయం అధికారులకు అర్జీ సమర్పించి సత్వరమే ఈ సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని లేనియెడల ఈ సమస్యల పరిష్కారం కోసం జనసేనపార్టీ కచ్చితంగా పోరపాటు పడుతుందని ఈ సందర్భంగా మై ఫోర్స్ మహేష్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంగాధర, జై కుమార్, షాదుల్లా, చోటు, బబ్లు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలిచ్చారు - ఇల్లు నిర్మించి ఇవ్వరా?

**అరకు జనసేన నాయకులు**

**అరకు, (జనస్వరం) :** అరకు నియోజకవర్గం మాదల పంచాయతీ పరిధిలో గల ముసిరిగూడ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు సాయిబాబా దురియా, మాదల శ్రీరాములు, అల్లంగి రామకృష్ణ, మత్స్యరాజు తదితరుల ఆధ్వర్యంలో ఆయా గ్రామంలో పర్యటించి, గ్రామస్తులతో సమావేశమై గ్రామంలో నెలకొన్న సమస్యల మీద చర్చించడం జరిగినది. ఈ సమావేశంలో జనసేన మాటలు %--% జనసేన సిద్ధాంతాలు గిరిజనుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఆ యొక్క గ్రామంలో వైయస్సార్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చి నేటి వరకు ఇల్లు నిర్మించకుండా ఈ ప్రభుత్వం చేతులు దులుపుకుందని తెలిపారు. దీనిపై స్పందించిన జనసేనపార్టీ నాయకులు సాయిబాబా దురియా, మాదల శ్రీరాములు, రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే గిరిజనులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇళ్ల పట్టాలిచ్చి జగన్ రెడ్డి నాయకత్వంలో ఇల్లు నిర్మించి ఇవ్వకుండా చేతులు దులిపేసుకున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తి మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిరిజనుల పట్ల చిత్తశుద్ధితో సమస్యల పట్ల దృష్టి కారించి సమస్యలను వేగవంతంగా పరిష్కరించేలా కృషి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని జగన్ రెడ్డి ప్రభుత్వానికి గద్దె దించడానికి రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు కదలిరావాలని, ఈ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, జనసైనికులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జోలికొస్తే మానవ బాంబులవ్వడానికైనా సిద్ధం

**జనసేన నాయకులు**

**డాక్టర్ మై ఫోర్స్ మహేష్**



**మదనపల్లి, (జనస్వరం) :** పవన్ కళ్యాణ్ జోలికొస్తే మానవ బాంబులవ్వడానికైనా సిద్ధం జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జోలికి వస్తే జనసైనికులందరూ జనసేనపార్టీ నాయకులు అందరూ మానవ బాంబులు అవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. 11 రోజులుగా పవన్ కళ్యాణ్ ఇల్లు, పార్టీ కార్యాలయం చుట్టూ కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ బయటకు వెళుతున్నప్పుడు తిరిగి వస్తున్నప్పుడు ఆయన వాహనాన్ని వెంబడిస్తూ పవన్ కళ్యాణ్ ని నిశితంగా పరిశీలిస్తున్నారు. మంగళవారం రాత్రి ఆయన ఇంటి వద్దకు వచ్చి గొడవ కూడా చేశారు. సెక్యూరిటీ సిబ్బంది నివారించుబోగా బూతులు తిడుతూ పవన్ కళ్యాణ్ ని దుర్భాషలాడుతూ గొడవ చేశారు. సిబ్బందిని కవ్వించే రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అయినా సమయం పాడిన సిబ్బంది ఈ ఘటన వీడియో తీసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇవన్నీ కూడా విశాఖపట్నం పట్టణ తర్వాతే జరుగుతుండడం గమనార్హం. మాలో అనుమానాన్ని బలపరుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుని పవన్ కళ్యాణ్ కి కేంద్ర బలగాలతో కూడిన భద్రత ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. పవన్ కళ్యాణ్ కి ఏదైనా జరిగితే రాష్ట్రంలోని ప్రతి జనసైనికుడు మానవ బాంబు రావడానికి కచ్చితంగా సిద్ధంగా ఉన్నారు. దయచేసి జనసేనపార్టీ నాయకులు జనసేన పార్టీ కార్యకర్తల సహనాన్ని మంచితనాన్ని ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నాయకులు చులకనగా తీసుకోవద్దండి. మీ పార్టీ నాయకులు కార్యకర్తలు చంపేస్తామని బెదిరిస్తారేమో మేము పవన్ కళ్యాణ్ కోసం మానవ బాంబులే ప్రాణాలు అర్పించడానికి అయినా సిద్ధం పవన్ కళ్యాణ్ కి ఏదైనా జరిగితే ఖచ్చితంగా జగన్ ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వమే కారణం ఆయనకి ఏ రకమైన హాని తల పెట్టాలని చూసినా రాష్ట్రం అల్లకులమవుతుందని ఈ సందర్భంగా డాక్టర్ మై ఫోర్స్ మహేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమరనారాయణ, రామ్మూర్తి, ఆంజనేయులు, ప్రవీణ్ నాయుడు, సందీప్, అయాజ్, శోభ, రూప, హర్ష, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి టౌన్ 34వ వార్డులో జనసేనపార్టీ కమిటీ ఎంపిక




**కదిరి, (జనస్వరం) :** కదిరి జనసేనపార్టీ కార్యాలయంలో జరిగిన 34 వ వార్డు సమావేశంలో అవార్డు కమిటీని ఎంపిక చేయడం జరిగింది. వార్డు అధ్యక్షులుగా హరి బాబు, ఉపాధ్యక్షులు : సీ.రాజశేఖర, పీ.కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.నరసింహులు, జే.సాయి, మచ్చా విశ్వనాథ్, పసుపులేటి చక్రపాణి, కార్యదర్శులుగా ఎం.కిరణ్ కుమార్, ఎం.ప్రదీప్ కుమార్, పీ. వీరమహేష్, బీ.సాయికుమార్, సంయుక్త కార్యదర్శులుగా రఘునాథ్, కేశవ, హేమంత్, వీ.నరసింహులు, సోషియల్ మీడియా సభ్యులగా జే.నరేష్, చెన్న కేశవ కార్యవర్గ సభ్యులుగా మహేష్, పెద్దిరెడ్డి, చిన్నా రెడ్డి, శ్రీకాంత్, యూ.వేణుగోపాల్, ఇంద్ర, అంజి, వై.అంజి, అనిల్ కుమార్, ప్రసాద్, ఖలీల్, నాగార్జున, ప్రవీణ్ కుమార్, పీ.రాజు, శివ, రోహిత్, దత్త లను ఎంపిక చేసి వారిని కదిరి జనసేనపార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా వార్డులోని సమస్యలను తమదృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేటందుకు కృషి చేస్తామని అలాగే మీరు ఎవరి ఒత్తిడికి భయపడాల్సిన అవసరం లేదని పార్టీ మీకు అన్ని విధాల సహకరిస్తుందని తెలియజేశారు. అలాగే మనం అంతా కలిసికట్టుగా పార్టీ బలోపేతం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు చలపతి కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ్, కిన్నెర మహేష్ పరకాల రాజేంద్రప్రసాద్, చక్రధర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇప్పటం గ్రామంలో రోడ్డు వెడల్పు పేరుతో

## అక్రమంగా ఇళ్లను కూల్చడం దారుణం

**పాలకొండ జనసేన నాయకులు**



**పాలకొండ, (జనస్వరం) :** ఇప్పటం గ్రామంలో రోడ్డు వెడల్పు పేరుతో సక్రమంగా కట్టుకున్న ఇళ్లను జగన్ ఆ ఇల్లుని కూల్చడం జరిగింది. మరి ఇప్పటం గ్రామ ప్రజలకు మనోధైర్యం ఇవ్వడానికి ప్రజల తరఫున ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ఈ సైకో ప్రభుత్వం ఇచ్చిన బహుమతి అడ్డుకోవడం ఏ కేసు లేని జనసేన నాయకుల్ని ఆపలేవు? పెట్టుకుంటే పెట్టుకో ఎంత మంది మీద పెట్టుకుంటావో, ఏం చేసుకుంటావో చేసుకో ప్రజలు కోసం అండగా జనసేన పార్టీ ఉంటుంది అని జనసేన జానీ చెప్పడం జరిగింది. మత్స పుండరీకం మాట్లాడుతూ రాష్ట్రంలో వినాసకాలే విపరీత బుద్ధి అన్న సామెత చందంగా వినాసకాలే వైస్సార్సీపీ బుద్ధి ఆనడానికి నిదర్శనం ఇప్పటం గ్రామంలోని ఇల్లు కూల్చివేతేలు. స్వాతంత్ర్య యోధులు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇండియన్ మిసైల్, భారత దేశం పూర్వ రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాంల విగ్రహాలను, హిందువులకు పరమ పవిత్రమైన కార్తీక మాసం సమయంలో శివుని వాహనం నంది విగ్రహాన్ని కూల్చడం చూస్తుంటే కుల మతాల పేరిట రాష్ట్రంలో ఘర్షణలు జరిగే విధంగా పిచ్చి తుగ్లక్ జగన్ రెడ్డి చూస్తున్నారు అని అన్నారు. ఇటువంటి హేమమైన చర్యని ఖండిస్తున్నాము. పిచ్చిడి చేతిలో రాయిలా జగన్ పాలన వుంది. ఈ రాష్ట్రన్ని రక్షించాలి, అభివృద్ధి కోరుకునేవాళ్ళు అందరు జనసేన పార్టీలోకి రండి సరికొత్త రాజకీయం వ్యవస్థను నిర్మిద్దాం భవిష్యత్ తరాలకు అండగా నిలబడదాం ఈ కులాల ఐక్యత, సామాజిక న్యాయం జరగాలంటే జనసేనపార్టీ అధికారంలోకి రావాలి పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలి జనంకోసం జనసేన ప్రజలు కోసం పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వావిలపల్లి నాగభూషన్, దత్తి గోపాలకృష్ణ లు పాల్గొన్నారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - **9642067900**

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl